First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

సం॥ చందా రూ ౭-౦-౦ అర్ధ ,, ,, ౩-౧౨-౦ విడి ప్రతిక ౦-౧-౪	హైదరాబాదు, (దక్కన్.) GOLCONDA PATRIKA HYDERABAD, (Dn.)	ఒకవారము తరువాత ప్రాతః ప్రతికకోరిన వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ కార్తీక శు॥ ౪ బుధవారము 2-11-32 { సంచిక ౪౮

అస్పృశ్యులు

అనగా నెవరు?

(పండిట్, వీరరాఘవశాస్త్రి)

మనదేశమందు గుణకర్మ విభాగములనుబట్టి నాలుగు కులములున్నవని చెప్పబడి యున్నవి. కాని పంచములను ఐదవ వర్ణమువారి యొక్కటి కలదని మన మెచ్చటను వినియెరుగము. పూర్వము నుండియు పంచములనగా మహాపాతకములు చేసినవారు. చండాలురనబడిరి. నా డస్పృశ్యులనగా [illegible] వారి [illegible] యున్నది. ఇట్టి చండాలురు ఇప్పటికిగలరని నమ్ముట పరమ హాస్యాస్పదమైన విషయముగా నున్నది. నా [illegible] మాతృభూమి యొక్క ఆది [illegible] నివాసులై యుండినవారు. వారు ఆర్యుల చేతను [illegible] ద్రావిడుల చేతను జయింప బడినవారై [illegible] తేబడి యుండినట్టి మనసోదరులని నమ్ముచున్నాను. వారి పూర్వ చరిత్ర ఎటులున్నను ఇప్పుడు వారిని సర్వవిధముల సభ్యతకు తెచ్చుట మన ఆవశ్యక విధియై యున్నది.

వారిసంఖ్య వారికష్టములు

ఈ అస్పృశ్యతా పిశాచము. హిందూజాతికి అనర్థకరము [illegible] చున్నది. ఈ అస్పృశ్యులు పలు రాష్ట్రములందు పలునామములచే పిలువబడుచున్నారు. ఇప్పుడు వారిసంఖ్య సుమారు [illegible] కోట్లని మనదేశమందు చాటబడుచున్నది. ఇంతసంఖ్యగల మన సోదరులకు అగ్రజాతులవారు పెట్టుచున్న యిడుములను [illegible] ఎంత కఠిన హృదయులైనను [illegible] వారిని అగ్రజాతులు లేవనియు ముట్టుకొనరు. అసహ్యమైనట్టి జంతువుల సహితము ఎత్తుకొని ముద్దాడెదరుగాని మనతో [illegible] రక్తమాంసములు కలిగి మనుష్యులనుపించు [illegible] మనయీ హరిజన సోదరులను ముట్టుకొనుటమాత్రము దోషమని యెంచెదరు. దక్షిణదేశములో ఈఘోరము అపరిమితమయి [illegible] అనుగుల దూరమున [illegible] నిల్వవలెను. [illegible] బాధల నన్నిటిని [illegible] చెప్పుదు [illegible] కొన్నిటి విషయమైన చెప్పకతప్పదు.

౧ వారిని దేవాలయములలోనికి రానివ్వరుగాని [illegible] వులని మాత్రము ప్రగల్భములు పలుకువార లెందరో గలరు.

౨ వారిని మొన్నమొన్నటి వరకును వీధిపాఠశాలలలోనికి రానివ్వక వారిని విద్యాగంధ శూన్యులుగా చేయుచుండిరి.

౩ వారిని వీధిబావులందు [illegible] గాని, మంచినీళ్లు [illegible] గాని తదితరము మంచినీటి [illegible] గాని నీటిని తీసికొననివ్వరు. ఇంతయేల వారు పడు బాధలు గురించి చెప్ప నవసరము

౪ ఇన్ని చెప్పనేల తుదకు వారిని మంచిప్రదేశము లందైనను [illegible] ప్రదేశములందు గ్రామమునకు [illegible] దూరమున నివసించుచు [illegible] నివసించుచున్నారు.

వారిలోగల లోపములు

ఇన్ని కష్టములు పడుచున్నను మన సోదరులు, ఇన్ని [illegible]

కూడను కొన్ని సంఘదురాచారములుగలవు. ఆదురాచారములు అగ్రజాతులవారి కఠినచర్యలచేతనే వారికలవడి యుండవచ్చునని నాఅభిప్రాయము, కొబట్టి వారిని అనురభ్యాసములనుండి తొలగించుట అగ్రజాతుల విధియైయున్నది. ఇట్టిసమయముల లో వారికున్న కొన్ని సంఘలోపములను గురించి చెప్పవలసి యున్నది. వారు చచ్చిన జంతుజాలముల మాంసమును భక్షించెదరు. వీరిలో చాలామంది సహజముగ మురికివసతుల కలవాటుపడినవారై మద్యమాంసంబుల నెక్కువగ వాడు చున్నారు. వారలందరికిని అగ్రజాతులవలె గౌరవము దొరక వలెనన్న వారు తమదురాచారములనుండి విముక్తులు గావలసి యున్నది.

వారిని అభివృద్ధికి తెచ్చుటెట్లు?

వారికి అగ్రజాతులవలన గలుగుచున్న కష్టములన్నిటిని నొక్కిపెట్టుగ తొలగించవలెను. అస్పృశ్యత చట్టప్రకారము గ దండనీయముగ చేయవలెను. దేవాలయములలోనికి వారు వచ్చుటకు ఏమాత్రము అటంకము లుండకూడదు. వారియందు విద్యావ్యాప్తి యెక్కువగ కలిగించవలెను. ఈ విషయమై పరదేశములనుండి వచ్చినట్టి క్రైస్తవసోదరులు గావించిన కృషిచాలా ప్రశంసనీయమైనది. ఈ అస్పృశ్యుల అభివృద్ధి కొరకై మొట్టమొదట పాటుపడినవారు వీరేయని చెప్పవచ్చును.

మనసోదరులను అస్పృశ్యులుగా గణించుటచే మనము పాశ్చాత్యదేశములందు అస్పృశ్యులమైపోతిమి. తుదకు మన పవిత్రమైన భారతమాతకుగూడ నెంతయో కళంకము వాటిల్లినది. కొబట్టి మనహిందూజాతి గాని తుదకు హైందవ సామ్రాజ్యముగాని అభివృద్ధికి రావలెనన్న మనలో లక్షలమంది స్వార్థత్యాగులు వీరిఅభివృద్ధికై పాటుపడవలసి యున్నది. ఈవిషయమై క్రైస్తవావతారమని నేనవేలచే పిలువబడుచున్నట్టిమహాత్మాగాంధీగారి పవిత్ర ఆదర్శమును మనముందరమును దృష్టియందుంచుకొనవలెను. మహాత్మాగారు అట్టి ఉపన్యాసముచే తృప్తిజెందక లక్ష్మియను నొక అస్పృశ్యబాలికను తనకూతురుగ పెంచుకొనెను తుదకు తాను జన్మతః అగ్రజుడైనప్పటికిని హృదయపూర్వకముగ నేనస్పృశ్యుడను అని చాటెను ఇప్పుడు అస్పృశ్యులకొరకై పాటుపడుచుండిన ప్రతివారు తాము మొట్టమొదట అస్పృశ్యులనుకొనియే సంఘమువలన కలుగుబాధలకోర్చి కార్యసంసిద్ధులుకావలెను.

ఈఉపన్యాసమును ముగించుటకు పూర్వము ఒకవిషయము కొంచెము చెప్పదలచుకొన్నాను. అస్పృశ్యులకు గలుగుచున్నకష్టములు వారి ఆర్థికహీనులగుటచే గూడ కలుగుచున్నవని చెప్పి తీరవలయును కొబట్టి అస్పృశ్యులకు యెక్కువగ సర్కారువారును ప్రజలును ఆర్థికవిషయమై చాలాసహాయము చేయవలసియున్నది. కనుక వారి కింకనెంత అభివృద్ధిచెందినవో వారికందు ఇప్పటికష్టము చాలాభాగము తొలగునని నా అభిప్రాయము.

హైదరాబాదు రాజ్యాంగము

శాసననిర్మాణసంఘముయొక్క అధికారములనుల్లంఘించి చట్టములను తీర్మానములను ఆజ్ఞలను గావించుట:—

విషయచర్చకు దిగుటకుముందు శాసననిర్మాణసంఘమన నేమిటో విశదీకరించి దాని ముఖ్యోద్దేశమును వెల్లడిచేయుట అవసరమని తలంచెదను.

" శాసననిర్మాణసంఘమన అనుభవజ్ఞులును సమర్థులునగు ప్రభుత్వోద్యోగాధికారులతోడను అనధికారసభ్యులనగా రైతులు జాగీరుదారులు వకీళ్లు వీరలపక్షమునుండి యెన్నుకొనబడిన ప్రజాప్రతినిధులతోడను కూడియుండు ఒకసంఘము. పరరాష్ట్రముయొక్క దేశకాలపాత్రాదుల ననుసరించి తదనుగుణముగా శాంతిస్థాపనకును రాజ్యాంగ సౌష్ఠవమునకును ప్రజాక్షేమాభివృద్ధులకును అవసరమగు శాసనములను గావించుచుండును"

మహాఘనతవహించిన ప్రభువుగారు ౧౭ వ ఇస్పందారు (౧౩౦౭ ఫసలీనాటి ఫర్మానుద్వారా చట్టనిర్మాణార్థము ఈ శాసనసంఘమును స్థాపించిరి. మఱియు ౧౯ వ ఇస్పందారు ([illegible]) తేదీన నిబంధనలయుక్తముగా పై సంఘనియామక మొనర్చుసందర్భమున తమ మొదటిఫర్మానును సవరించి "మాదృష్టియందు ఇదివరకేయున్న శాసననిర్మాణసంఘపు యావద్విషయములను పునర్విమర్శనము గావించవలయును. వలన ప్రజాసామాన్యమునకంతటికిని అనుకూలములును, లాభప్రదములునగు శాసనములు నిర్మింపబడుట యవసరము మఱియు ప్రజలందరును జాతిమత వివక్షతలకు స్థలములేకుండా సమానభావమున న్యాయము బడయుటకు వీలుకలుగవలయును" అని ప్రతిపాదించియుండిరి.

ఇంతియేకాదు అదాలతు కోత్వాలీ ఉమూరు ఆరుశాఖలకు జెందిన ౭ వ మెహరు (౧౩౨౮) నాటి (నెం ౨౩) నిషానుగల ఇస్తెహారులో జాగీరులనుండి ఖాలసాఅయిన ప్రదేశపు శాసననిర్మాణమును ముచ్చటించుచు మహాఘనతవహించిన ప్రభువువారు ఈక్రిందివిధముగా వక్కాణించియున్నారు.

"సర్కారుఆలీ ఈదేశపు ప్రభుత్వబాధ్యతను వహించు ప్రధానశక్తి కావున పౌరులందరి ధనప్రాణమానాదుల రక్షించుట దాని ప్రథమవిధి. వారు గొప్పవారైనను చిన్నవారైనను శ్రీమంతులైనను జాగీరులలో నివసించినను ఖాలసాలో నివసించినను ఈ సంరక్షణకు నర్హులే! పౌరుల ధనప్రాణసంరక్షణలు అనుభవజ్ఞులును సమర్థులును గుహారిచ దేశమందలి వివిధసంఘములయొక్క అవసరములను దృష్టియందుంచుకొని నిర్మించిన శాసనములద్వారా జరిగినట్లు యొండొకమార్గముచేత దేనిచేతను జరుగనేరదు.

కావున మహాఘనతవహించిన ప్రభువువారి ఉద్యోగులు ప్రజాపరిపాలనాదృష్టితో శాసననిర్మాణమునకై యొకసంఘము నేర్పరచినారు. అందులో సమర్థులును అనుభవజ్ఞులునగు ప్రభుత్వోద్యోగులేకాకుండా బాహ్యపు అన్నిసంఘములనుండి యెన్నుకొనబడిన ప్రజాప్రతినిధులుకూడా చేరియున్నారు. ప్రజలయొక్క శాంతిసౌభాగ్యములకును రాజ్యవ్యవస్థకును రాష్ట్రమునందంతటను యొకేవిధ శాసనములుండుట అవసరము కావున యొకేదేశపు న్యాయస్థానములందు వివిధశాసనములు అమలునందుండుట అసమంజసము. జాగీరులయందైనను, వేరువేరు శాసనములుండుటకూడా మిగుల సందర్భశూన్యము కావున సర్కారుఆలీవారి శాసనములను నిబంధనలను ప్రస్తుతము ఆచరణయందున్న కాని ఇకముందుసిద్ధముచేయబడునట్టివికాని స్థలవిచక్షణలేకుండా ఖాలసా సరఫుఖాసు జాగీరులయందంతటను మొదట వ ఆజూరు ౧౩౨౮ వ ఫసలీనుండి సంపూర్ణముగా ఆచరణయందు పెట్టవలయును" అని యున్నది. పై తేదీనుండి సర్కారుఆలీవారి ప్రజలందరికిని వారెచ్చట నివసించువారైనను ఆయాశాసననిబంధనాధులకు లోబడియుండుట తప్పని విధి

మహాఘనతవహించిన ప్రభువువారు వ్యక్తిగతమైన ప్రభుత్వము ఎంతమంచిదైనను ముఖ్యముగా ప్రజాశాంతి సౌఖ్యములనేముఖ్యదృష్టియందుంచుకొను నవుడుసభవారిద్వారాయొనర్చబడు ప్రభుత్వమునకు సరిరాదని తలచి ౨౭ వ సఫరుల్ముజఫ్ఫరునాటి ఫర్మానుద్వారా ఒకయుత్తమప్రభుత్వవిధానమును నెలకొల్పి, మంత్రులసభ (బాబెహుకూమతు)ను స్థాపించిరి. మఱియు ప్రస్తుతపు శాసనసంఘపు ఏర్పాటులు నేటికాలపు అవసరములను పూర్తిచేయజాలవని, ౧౭వ జమాదిలవ్వల్ ౧౩౩౦ వ హిజరీనాటి ఫర్మానుద్వారా ఈక్రిందియభిప్రాయమును వెలిబుచ్చిరి.

"అధునికకాలపు అవసరములనుబట్టి చూడ ప్రస్తుతమున్న శాసననిర్మాణసంఘములు వలసినట్లు పనిచేయునట్లు కనిపించుటలేదు. కానిచో నేను నాప్రియమైన ప్రజాభివృద్ధికై అవసరమని అనుకొన్న విషయములు పరిపూర్తియగునని నమ్ముటకు వీలులేదు. కావున శాసననిర్మాణసంఘమును ఎక్కువ సభ్యులతో మొనర్చి దానిని ప్రభుత్వమునకు ఎక్కువ సహాయకారిగ నొనర్చుటకు ఆచరణకు తీసుకొనరావలసినవిషయముల పరిశీలన సంపూర్ణముగ గావింపవలయును. ఈకారణములకై ప్రస్తుతశాసననిర్మాణసంఘముయందు రాష్ట్రమునందలి ఎన్నదగిన సంఘములన్నిటిలోను తేని ప్రాతినిధ్యము కలుగజేయుట కవసరమగు భగోటాసంతను అతిత్వరితముగా సిద్ధపరచుటకై ప్రభుత్వసభాధ్యక్షుని శాజ్ఞాపించనైనది."

పై నకలనబరచిన విషయముచే శాసననిర్మాణసంఘమునుండిమాత్రమే శాసనములు గావింపవలయునని ప్రభువుగారి అభిప్రాయమైనట్లు దృఢముగా తెలియుచున్నది. ౨౪ వ ఇస్పందారు ౧౩౦౭ ఫసలీలో జారిచేయబడిన ఖానూనచము బారికులో పదోవ దఫాలో రాజుగారి ఆజ్ఞప్రకారము ఏసరిశ్తాశాఖవారికైనను క్రొత్తశాసనమవసరమైనప్పుడు దానిచిత్తుప్రతిని సిద్ధమొనర్చి శాసననిర్మాణసంఘమునకు పంపించవలయును. పై సంఘము దానినంగీకరించినపిదప మహాఘనతవహించిన ప్రభువుగారి సన్నిధికి మంజూరికై పోవలయును. పిమ్మటనే ఆశాసనము ఆచరణకు రావలయును. ప్రస్తుతము ఇదేపద్ధతినాగరికదేశములందంతటను అమలునందున్నది. శాసననిర్మాణసంఘములుకూడా అంతటను విశాలమొనర్పబడుచున్నవి.

విశాలములగు రాజాజ్ఞలున్నప్పటికిని తద్వ్యతిరేకముగా అమలుజరుపబడుచున్నది. నలుబది సంవత్సరములక్రిందట స్థాపించబడిన శాసననిర్మాణసంఘము కొంతపనిచేయుచున్నది. దీనిచే జరుగవలసిన పనిని వివిధశాఖలవారు (సిరిశ్తాలు) తమ ఇష్టమువచ్చిన కానూనులను, హుకుములను, పై సంఘపుసంబంధము లేకుండనే సర్కారుఆలీ నేరుగా మంజూరీచేయించుకొని వానిని ఆచరణ

కు తెచ్చుచున్నారు. అందుచే ఆచరణయందెన్ని యో యిబ్బందులు కలుగుటయేగాక, పౌరుల శాంతి జీవనమునకు భంగమొనర్చి వారిహక్కులకు తీవ్రనష్టమును కలిగించుచున్నది. మఱియు మాలు అదాలతు మొకద్దమాల తీర్పులయందు పెక్కులిక్కట్టులు కలుగుచున్నవి. పై వివరించిన రాజాజ్ఞలకు విరుద్ధమగుటచే పూర్వపు ముషీరు ఖానూనుగారు సర్కారువారి మర్జాలీనిగైకొని ఆరోవతీరు (౧౩౦౯) తేదిన ఈక్రిందిఆజ్ఞను ఇవ్వవలసివచ్చెను.

"కొన్నిసమయములలో వివిధ మహకమాలనుండి శాసనముల స్థానమును చిరముగా నాక్రమించగల హుకుములను జారీ చేయుచున్నారు. వానిఫలితము పౌరులహక్కులపైన పడుచున్నది. శాసన నిర్మాణసంఘముండగనే ఇట్టుల గష్తీలు, కవాయిదులు, మొదలగునవి జారీచేయుట సమయుక్తపద్ధతికాదు. ఏలన అట్టులచేయబడిన ఖానూనలకు ప్రతివారుకూడా లొంగిఫుండ వలయునన్న నిర్బంధములేదు. కావున సాధారణముగా అవసరమగు హుకుములన్నియు ఈసంఘమునండే మర్జాజారీపొందినతరువాతనే శాస్త్రముసంబాచరణలో పెట్టబడుట యావసరము. అటులచేయుటవలన ప్రతిన్యాయస్థానముందుకూడా, వానికి ఉచితస్థానమొసంగి, వానిప్రకారముఆచరించుకొనుటకవసర ఆక్షేపణలు చేయవీలులేకుండనుండును. ఈవిషయములన్నియు పేష్కారీవారి సమక్షమునపెట్టబడినవి. పిమ్మట ముందుప్రభుత్వపు అభిప్రాయమునకు వ్యతిరేకముగా ప్రస్తుతపు ఖానూనందు మార్పుకలిగించు హుకుము నేదియైనను జారీచేయక నియమప్రకారము ఈసంఘమునందు చిత్తు చట్టమును ప్రవేశపెట్టి ఉచితచర్యగైకొనవలయునని ప్రభుత్వము వారొక హుకుమును జారీచేయుట యుక్తమని అభిప్రాయ మొసంగిరి."

మ॥ ఘ॥ ప్రభువుగారి ౨౩వ తీరు ౧౩౦౯ ఫసలీ తేదీన అంగీకరింపిననేటిశాసనసంఘపు నియమావళిప్రకారము, ఏశాఖవారికిగాని స్వంతముగానైన లేక నేరుగా ప్రభుత్వాంగీకారముచేనైన, శాసనములగాని, నియమములుగాని, ఆజ్ఞాపత్రములుగాని ప్రవేశపెట్టు యధికారము బొత్తిగాలేదు. కాని పైవివరించిన విఫులఫర్మానాలకు ప్రతికూలాచరణ జరుగుచున్నది. క్రొత్తక్రొత్త ఉత్తరువులెన్నియో శాసననిర్మాణసంఘమువారి కెరుకలేకుండనే యొసగబడుచున్నది. అందుచే ఇట్టియాజ్ఞలు న్యాయస్థానములచేతను, పౌరులచేతను, ఉల్లంఘనీయములేకుండా, మన్ననాగరికత ప్రభుత్వమునకు అపవాద హేతువు లగుచున్నవి. కావున శాసననిర్మాణసంఘపు కార్యదర్శులును సభ్యులును, ముఖ్యముగాన్యాయవాదులప్రతినిధులు, ఈవిషయము బాగుగా నాలోచించి శాసననిర్మాణసంఘపు ప్రాముఖ్య గౌరవములను నిలపెట్టుటకై ఇదివరలో పైసంఘమున కెరుకలేక యేప్రవేశపెట్టబడిన శాసనములను, ఉత్తరువులను నియమములను రద్దుచేయించుటయందు శ్రద్ధగైకొని ప్రభుసత్తములవారి హృదయాభిలాషను పూర్తిచేయుదురని దృఢముగా విశ్వసించుచున్నాము.

దీని ప్రతిపత్రములు రిహాబరుదక్కన్, ముషీరుదక్కన్‌లకు పంపి చాలాకాలమైనను ఇంకను ప్రచురింపబడలేదు.

శ్రీనివాసారావు మనసూరు

—

సర్కారువారికి పరాజయము

—

పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రీయ శాసనసభ

పెషావరు, అక్టోబరు ౧౫.—

భూమిశిస్తులోను, ఆబియానా సిరియతులోను కలసి ౧౦౦ కి ౫౦ వంతున తగ్గింపవలెనని ఖానుబహదూరు రహీం ఖానుగారు పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రశాసనసభలో ప్రతిపాదించిన తీర్మానము అంగీకరింపబడెను ఇందువలన సర్కారువారికి ౧౩ లక్షల రూపాయలు తగ్గును. తీర్మానమునకు, జమీందారులు లిబరలుపక్షమువారు అనగా జాతీయవాదులందరును అనుకూలముగా ఓటిచ్చిరి. భూస్వాములపై గలరులు చాల అధమముగా నున్నవనియు సంతోషముగ ప్రభుత్వమువారు రైతులకు సహాయముచేయవలెననియు ఉద్యోగుల జీతములనైనను యింకను గాను తగ్గింపవలెననియు లేనిచో ఉపద్రవము సంభవింపగలదనియు వారు చెప్పిరి

ఠివిన్యూకమీషనరు ఇదిగేవను కొద్దిదక్క ప్రస్తుతపు శిస్తులు, తారువాలు చాలసరసముగా నున్నవని చెప్పిరి

హిందువులు ప్రభుత్వమువారికి ఓటులనిచ్చిరి. వారు తీర్మానమందలి ముఖ్యవిషయమునకు అనుకూలురైనను అంత హెచ్చుగా శిస్తును తగ్గించుటకు ఒప్పుకొనజాలమనిరి.

తీర్మానము ౧ వోటు ఎక్కువగా నచ్చినెగ్గెను.

పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రమునకు కేంద్రప్రభుత్వము వారు సహాయముచేయునట్లు నూతనరాజ్యాంగ సంస్కరణ శాసనములో లిఖితపూర్వకముగా నిర్ణయింపబడవలెనను తీర్మానముపై సభలో అన్నిపక్షములవారును ఏకాభిప్రాయులుగానుండిరి. ఇట్లు చేసినచో పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రము యొక్క పరిపాలనము ఇతరరాష్ట్రములతో సమానముగా నుండునని వారు చెప్పిరి. కేవలము భారతదేశముయొక్క రక్షణమునకేగాక సామ్రాజ్యముయొక్క రక్షణకుకూడ సరిహద్దురాష్ట్రము తోడ్పడుచున్నదని సభ్యులు చెప్పిరి. దానికి ప్రతిఫలముగా తమరాష్ట్రముయొక్క అభివృద్ధికి ప్రభుత్వము వారు తోడ్పడవలెనని వారు కోరిరి. ప్రభుత్వమువారు యితర సభ్యులతో నేకీభవించి చర్చయొక్క ఫలితమును భారత ప్రభుత్వమువారికి తెలుప నంగీకరించిరి. తీర్మానము ఏకగ్రీవముగా నంగీకరింపబడెను

—

నిజాం రాష్ట్రాంధ్ర రైతుల వ్యవసాయ ఫలితములు

(అయితరాజు, జీడికంటి రామారావుగారు)

మన నిజాం రాష్ట్రమునం దాంధ్రప్రాంత్యపు రైతుల వ్యవసాయఫల పరిస్థితులు మిక్కిలి దుర్భరములగుచున్నవి. ఏటి కేటికిని తీసికట్టేగాని యభివృద్ధిసూచనలు బొత్తుగా కనుపించుటలేదు. ధరలుపడిపోవుచున్నవి. పంటలు సన్నగిలుచున్నవి. వ్యయభారములు మిక్కుటము లగుచున్నవి. ఈ సంవత్సరము ఆంధ్రదేశపు రైతుల నష్టకష్టములు వర్ణనాతీతములు. గత సంవత్సరము వరిపంటలు తగ్గినవని ధరలు మందముగా నున్నవని రైతుల యార్థిక దురవస్థలను ప్రభుత్వమువారు గమనించి నానా కాలములోను కవమంతు నిరుడువరకు మాత్రము తీసివేసి రైతులకృతజ్ఞతకు పాత్రులైరి. ఈసంవత్సర పరిస్థితులుగూడ మిక్కిలి గడువార్గములై యున్నవి. ఈసంవత్సరము యింతవరకు వేయబడిన పైరు ఏమాత్రము నుజన్నుగా లేవు. సజ్జ దేశమునందంతట సంపూర్ణముగా చెడిపోయినదై యున్నది. పెసర మినుముగా వేసినవి మఖకార్తెలో వర్షములేక పోవుటవల్ల కొతలోపించినది. యిక లేతలు నక పాలవుంటవి. అవిగూడ కొన్ని ప్రదేశములందు వెనుక సరివానవల్ల పైరుపత్తి పచ్చబిళ్ల పురుగుపట్టి కొతతక్కువ అని చెప్పుచున్నారు. మొత్తముపైన పెసరపంట రెండుభాగములు తరుగు కనబడుచున్నది. పునాసాతోబాటుగా యిదేమోస్తరుగా నుండవచ్చును, ఒకసారి సాగువిషయము చూచినచో అంతవరకుగూడ, విశేష మాశాంకురములులేని యీసంవత్సరం వర్షపాటు మొదలు మొదలు కురిశియు ఎవరైన ప్రోట్ల ఆరంభమున దంతేలేక నానాకాలపు సాగుతరుణమున వర్షించకయు కొన్ని చెరువులు తగునాయిన కొరజలపూరితములుగను, కొన్ని నర్జలములుగను విచిత్రగతి ఏర్పడినవి. మొదలు తొందరగా నిరుదొవడిన చెరువులక్రిందటి పొలములు నాట్లు కాబడి అప్పటినుండి వర్షాభావమున నీరు ఇంకిపోయి కోదన సారాయణమున కొలవాలను లైనవి. నిర్జలములుగానున్న పొలములు కొన్నిటికి పుబ్బపుర్తెర కార్తెలయారంభమునందు వర్షించినాబడి నిరు రాబడియున్నాను రైతుల అకాలకృత్యములవల్ల నష్టించజేయుచున్నవి. స్వల్పజలముతో మొదలు మఖపుబ్బలలో నాటువేయబడినపైరు గూడా తీవ్రమైన యెండవల్ల రోగభూయిష్టము లగుచున్నవి. మొత్తముపైన నిసంవత్సరము వరిపైరు చక్కగానుండునను నాశచాలతక్కువ. వెనుకనుంచి పుత్తదవానలు అకాలమై పెద వేసినతోన్నపై పెట్టుచున్నగున వానిని చెడి మరల పెద వేయుటకు విత్తనగింజలులేకయల్లాడవలసివచ్చుచున్నది. పశువులుమేయు గడ్డి బలిసి సరిగా పెరుగుటలేదు అనుదాలకు పుట్టకతోన చీడ, జంగి పురుగు అరంభమైనది. ఈవిధమైన యపలక్షణములతో శోషింపబడుచున్నను తప్పించుకొని మిగిలినపైరు మందు కార్తీక మాసమునందు రాగలదను లోకవదంతిగల తుపాను నాశనమొందకుండా ఫలప్రదము పైరతులను సంతృప్తిగా జీవనపోషణ జరిగించునను ధైర్యము మాకంతేయు దొరకుచున్నది. కావున ఈపరిస్థితులనుబట్టి పంట సగటికంటె మిగులక పోగా అంతకంటె గూడా యిన్యాయముగు జేమోయను భీతి రైతుమండలి కంతటికి గట్టిగా గలుగుచున్నది.

ఇకధర్మములు విచారించుచు వ్రాయునిన అవిగూడా విరుటికి తీసిపోగా అంతకంటెను చాలతగ్గుచున్నటుల ఈ క్రిందచూపిన రసంవత్సరములపట్టిక వివరము నుండి బోధపడును.

ప్రతి ౧కి రూ. మానికెలు (పావుంశేర్లు) చొప్పున

దినుసు పేరు స॥	౧౩౫౫	౧౩౫౪	౧౩౫౩	౧౩౫౨	౧౩౫౧ ఫ.
వడ్లు	౧౭.౪	౫౩	౭౦	౪౦	౪౦
జొన్నలు	౧౬.౫	౬౦	౭౦	౫౩	౫౦
సజ్జలు	౧౬.౦	౬౦	౭౫	౮౦	౮౦
పెసలు	౧౧౧౫	౧౦౫	౧౦౫	౯౦	౭౩
కందులు	౧౧౦౭	౯౭	౯౪	౭౫	౫౫

ఈవిధముగా రైతుమండలి ఎక్కువ పండించునట్టియు వారికవసరమైనట్టియు తనుబండారపు గింజలకిలన చూపనైనది. ఇందులో క్రొత్తగింజవచ్చినట్లు మరింతధర తక్కువగునని తోచును. గాని వృద్ధియాశయము లేదు. పశుజాడ్యములు పెచ్చుపెరిగివిశేష పశునాశనమువలన కలిగిన నష్టవిశేష మటుండగా నూతనపశువులను కొనుసంపాదనకు డబ్బులేని యీకాలమునందు రైతులు జీవనపోట్లు వర్జింపనలవిగాదు. ఇట్లే నిరుడు పంటలులేక పత్తిదివవమునకు గింజలుగాని పేదరైతులు ధాన్యసంగటములేక విత్తుగింజలు మరియితర వ్యవసాయసాధనవిషయికమైన వ్యయమునకు వలయు ధాన్యధన సంపాదన కెంతెంత శ్రమలనొందవలసి వచ్చెనో కరువుకాలమైనను తగ్గింపు నొసగక ప్రస్తుతమైన వేతనముల గడించి యధికారమును పాలించు యాజమాన్య సుఖపరులగు పట్టణములనుండి రాబడు యధికారులకును, ధనసమృద్ధిగల యాగర్భ శ్రీమంతులకును. ఊరక చేతులపై మనస్సుపెట్టి గడింపుకొనుచు జాగీర్దారులు, సంస్థానాధిపతులకును జేసేయు వ్యవసాయకులు గాక వేసురూపముగ

నగదు పూర్వమువలె రాబడిగల ఏలికి యుద్యోగస్థులు విదితములుగాజాలవు. భూమిగల వ్యవసాయకులకే యివి యనుభవవేద్యములుకాగలవు. ఈలాటి దుర్భర దుస్సంకటావస్థకు లోనగుచున్న రైతులికముందెట్టి శక్తి సంపన్నులుకాగలరో పంటలు పండక, గింజలకుధరలులేక జీవనము గడపుకొనుటకు వలయు క్రయభారములను నిర్వహింపలేక కృశిభూతులై పోయెడి మన నిజాంరాష్ట్రాంధ్ర దేశపు రైతులు ఈ సంవత్సరము తొంటివలె యధవపుశిస్తు లెట్లు చెల్లింపగలరో యోచింపదగును. గతవత్సరమే చెడిపోయినదైనను నేడు అంతకంటెహీన పరిస్థితు లేమర్పడునప్పుడు మునుపటికంటె మరింత యధిక పతనము కలిగనున్నట్లు విస్పష్టముగాదా! అట్టియెడ నిరుడుకంటె ఈసంవత్సరము రైతులుఅధికసహానుభూతినొంద యోగ్యులేలగాకుందురు?

ప్రభుత్వమువారు నిరుడువలె యీసంవత్సరము గూడా మాగాణిశిస్తులోను మెట్టశిస్తులలోను తగ్గింపు జేసి రైతుల యార్థిక దురవస్థను బాపుటకు బూనుకొనుటయుక్తము. రైతు శ్రేయమునే సదా వాంఛించుచుండు మననిజాం ప్రభుత్వ పరిపాలకు లీదుష్టకాల పరిస్థితు లాలోచించుటకు వెనుకొడువారు కారు. కరువులలో బీదలసుచితముగ ధాన్యమొసగి, అన్నసత్రములు పెట్టినట్టున్న దావమిడి వడ్డీలులేకను, స్వల్ప వడ్డీలతోను యప్పులిచ్చియు తుదకు నిరుడుశిస్తునుగూడా తాత్కాలికముగ తగ్గించినరు రైతువృద్ధిని యాకాంక్షించుచుండు మన నిజాం ప్రభుత్వమును రైతులందరు పలుతావులనుండి వేడుకొనిన యెడల ఈసంవత్సరముగూడా మునుపటివలె సహానుభూతిని గనబడుట వెనుకంజవేయరు.

నిరుడు ప్రభుత్వమువారొసగిన శిస్తు తగ్గింపు సహాయము మాల్గుజారీ శాఖక్రింది యధికారులవలన సక్రమముగా సకాలమునసందని కారణమువలన చాలమంది యుందరిలాభమును తృప్తికరముగా పొందజాలనివారైనారు కావున ఈసంవత్సరమైనను భవిష్యత్ భీతి వాతావరణము నిస్సందేహముగా బొడగట్టుచున్నప్పు డీసంవత్సరమైనను కిస్తులకుపూర్వమే శిస్తులు తగ్గించుట పెద్దలు ప్రసాదించుటకు విన్నవించుకొనుటకర్తవ్యము కొజాలమని నంచిది.

శాసనసభలు కొన్నదెప్పుడు

హైదరాబాదు డెలిగేటు

శాసనసభలు కొన్నరెప్పుడు హైదరాబాదునుండి డెలిగేటుగా పోవుటకు నియమింపబడిన సర్ అక్బర్ హైదరీగారు ౨౬ వ తేది సాయంత్రము బొంబాయికి బయలుదేరిరి. వారితోగూడా శాసనమాయుడు సాలెహైదరియున్నారు. వారికి సముంచబడున్న పోవును రైలుస్టేషనువద్ద గొప్పగొప్ప ఉద్యోగులు వారిని సన్మానించిరి.

ప్రకటన

జీడికల్లుజాతరవస్త్రప్రదర్శనము

దైవానుగ్రహము వలన ఈ సంవత్సరము అన్ని జిల్లాలయందలి వానలు చక్కగా నుండినందున ఏవిధమగు బాధలు లేవు. ఇందువలన జీడికల్లు జాతర ఈ సంవత్సరమున తేది ౯ డైనుండి ౨౦ డై వరకు సాగించబడుటకు ఏర్పాటు చేయుచున్నారు. ఈ సంవత్సరము మిక్కిలి రమ్యముగా జరుగును. వర్తకులకు ఈ సమయములో తమ వస్తువుల విక్రయములకై మంచి అవకాశము దొరకును. జాతరా సందర్భమున డై నుండి (సుమారుగా) వస్త్ర ప్రదర్శనముకూడా ప్రారంభించ బడును. నిజాంరాష్ట్రపుచేతి పనిముట్లు, పశువులు, మొదలైన వాటికి అర్హతనుబట్టి ఇనాములు యిప్పించబడును. కావున వడ్డవారు మొదలగు ఉత్సాహవంతులగు పనివారు ఈ మంచి సమయమును వ్యర్థము చేయక తమ తమ వస్తువులుచేర్చి ప్రదర్శనశాలను అలంకరింతురని నమ్మబడుచున్నది. ప్రదర్శనములోవస్తు సముదాయములను ప్రవేశపెట్టువారు కొన్నిదినములకు మొదట మాకు తెలిపిన యెడల ప్రతియొక విధమగు సౌకర్యములు కావించుటకు ప్రయత్నము చేయబడును.

తహశీల్ జనగాం ... } సర్వ్యాదుగులాందస్ గీక్
తే ౧౮-౧౧-౪౭ ఫ } మీర్ మజ్లిస్ లోకల్ ఫండు

---

౫౩ వ గష్తీ రివిలుకమిటీ

అక్టోబరు ౨౫ వ తేదినాడు సాయంత్రము ౫౩ వ గష్తీరివిలుకమిటీ ... హనుమంతరావుగారియింటివద్ద సమావేశమై ౫౩ వ గష్తీ నిర్ణయముచేయుంను విషయమై చర్చించెను ... తెలియును.

గోలకొండ పత్రిక
అంగీరస నామసంII కార్తీక శు॥ ౪
బుధవారము

తిరువాన్కూరు రాజ్యాంగ సంస్కరణములు

తిరువాన్కూరు మహారాజుగారి సంవత్సరమున తమ జన్మదినోత్సవ సమయమున సంస్థాన పరిపాలన యందు ప్రవేశపెట్ట దలచి ప్రకటించిన సంస్కారములు, అసోసియేటెడు ప్రెస్సువార్తలు తెల్పునంత మట్టుకు, మునుపటికన్న ఒక అడుగు ముందుకే జరిగిన వని వచ్చును. కాని, యివి సంస్థాన ప్రజల నెంతవరకు తృప్తి పొందించ గలవో సందేహింప వలసియున్నది. ఏలయనగా ప్రజలు శాసనబద్ధులై రాజ్యపాలనమందు తమ యభిప్రాయమును ప్రతిఫలింప జేయుటకును, ప్రభుత్వమువారిచే తమ శ్రేయోభివృద్ధి కనుకూలములగు విధులను ఆచరింప జేయుటకును, మునుపటికన్న యిప్పు డెక్కువ యవకాశము లభించుచున్నది.

పూర్వము ఒక్కొక్కరును సంవత్సరమునకు రెండేసి వందలున్న విజ్ఞప్తుల నంపుకొనుటకు మాత్రమే అనుమతి గలిగియుండిన సభ్యులుగల శ్రీమూలము అసెంబ్లీకి యిప్పుడు రాజ్యవ్యయ ఖర్చుల కనుమతి నిచ్చుట మొదలగు యధికారములను గ్రహింప బడినను, మునుపు కౌన్సిలుగా నుండి యిప్పుడు రెండవ శాసన సభగా చేయబడు లెజిస్లేటివు కౌన్సిలు నిర్మాణరీతి చూడ, అది మొదట సభలో అంగీకరింపబడి ప్రజానుకూల నిర్ణయములను ప్రతిఘటించుట కవకాశము కల్గునేమోయని భయము పొడముచున్నది. ఎందువల్లనన రెండవ సభలో గొప్ప గొప్ప జమీందారుల పక్షమునను ధనవంతుల పక్షమునను ఎన్నుకొన బడినట్టి ప్రతినిధులు ప్రభుత్వమువారు నియోగించిన సభ్యులతో గూడి ప్రజాసామాన్యము పక్షమున వచ్చిన ప్రతినిధులకన్న ఎక్కువ సంఖ్య గలవారగుదురు. విశేషముగా ప్రజాసామాన్యాభిప్రాయములపై రెండుపక్షములకు విరుద్ధములు. ఇది ఒకచేతితో యిచ్చినది రెండవచేతితో తీసికొనినట్లున్నది.

ఇంతియుగాక రెండు సభల యంగీకారమును బడసిన తరువాత ఆ తీర్మానములను ప్రభుత్వమువారు ప్రతిఘటించుటకు వారి కధికారము గలదో లేదో తెలియకున్నది. ఇట్టి యధికారమున్నచో, అవి తరుచుగా ఉపయోగింప బడవచ్చును.

ఇట్టి భయముల కవకాశమున్నను మొత్తముమీద యీ సంస్కారములు తిరువాన్కూరు సంస్థానమును బ్రిటిషు ఇండియాతో సమానముగు స్థానమునకు యెత్తినవి. ఇందువలన, ప్రజలు మెలకువతో పని చేయుటకు యవ్వందు పక్షమున తమ శ్రేయస్సుకు అవసరముగు విధులను ప్రజలు ప్రభుత్వము వారిచే ఆచరింప జేయుటకు మునుపటికన్న యెక్కువ అవకాశ మేర్పడుచున్నది.

గన్నీసిమ్మా శిక్ష
మాటమవాళ్ల తొమ్మిది
నెలలు దాటి
౬౭ దినములైనవి

తిరువాన్కూరు ప్రభువుగారు ఇంతటితో విరమింపక యీ సంస్కారముల వలన ప్రజలు రాజ్య శ్రేయోభివృద్ధియందు చురుకైన జోక్యమును కల్గించుటకు పూనినతోడనే యిప్పటి సంస్కారముల యందుండు లోపములను దీర్చి ప్రజాపాలనమును సత్యము జేయుచో వారియెడల ప్రజలకుండు భక్తి గౌరవములు మరింత హెచ్చుననుటకు సందియము లేదు.

పెరంబూరు వర్కుషాపులో సమ్మె

యమ్. యస్. యమ్. రైల్వే కంపెనీవారు పెరంబూరు వర్కుషాపునుండి ౨౦౦ మంది పనివాండ్రను తీసివేయుటకు తీర్మానించుటచే అక్టోబరు ౨౧ వ తేదినాడు యమ్. యస్. యమ్. రైల్వేయూనియను యొక్క మదరాసు బ్రాంచివారు తీర్మానించిన ప్రకారము ౨౮ వ తేదినాడు సమ్మె ప్రారంభింపబడెను. కొంతమంది పనివాండ్రను పూర్తిగా తీసివేయుటకు బదులు పనివాండ్రనందరినియుంచి, ఒక్కొక్కరిచే కొద్దికాలము పని చేయించుచు ఒకరినిమార్చి ఒకరికి సెలవు లిచ్చుటకు రైల్వే అధికారులు ఒప్పుకొనే పక్షమున పనివాండ్రలో యెవరికిని జీవనోపాధి పూర్తిగా పోకుండా ఉండునని పనివాండ్రు సూచించిరి. దీనికి రైల్వే ఏజంటుగారు ఒప్పుకొనక ప్రతికూలముగా జవాబిచ్చిరి. అందువలన యూనియను బ్రాంచివారు పనివాండ్రకు సమ్మెగట్టుటకు సలహానిచ్చిరి. రైల్వే అధికారులు ప్రస్తుతపు ఆర్థిక దుస్థితిలో అంత యెక్కువ మందిని ఉంచుకొనుట కష్టమనియు, ౨౦౦ మంది యెక్కువను తీసివేయ వలసినవారె యనియు చెప్పుచున్నారు. ఈ విషయమై యూనియనుకు అధ్యక్షులగు వి. వి. గిరిగారు. ఇండియా ప్రభుత్వమునకును హోముబోర్డునకును తెలిపిరి. ప్రత్యుత్తరమింకను రాలేదు.

సమ్మె శాంతముగా జరుగుచున్నది. మొదటి రోజున సమ్మెలో చేరని కొందరు ఆంగ్లో-హిందువులును ఫోర్మనులు మొదలగువారు ౨౯ వ తేదినాటికి సమ్మెలో చేరిరి. ౩౦ వ తేదినాడు గుమాస్తాలు కూడ కొంతమంది చేరిరి. వి. వి. గిరిగారును యూనియను సెక్రటరీగారును పనివాండ్రు ఉద్రేకముతో రైల్ స్టేషనుల చుట్టును మూగకుండునట్లుల బోధించుచున్నారు. వారిప్రయత్నములు ఫలించుచునే యున్నవి.

బెజవాడ యూనియను బ్రాంచివారును, ఆర్కోణం యూనియను బ్రాంచివారును పెరంబూరు వర్కుషాపు పనివాండ్రకు సమయము వచ్చిన ద్రవ్యరూపముగా కూడ సహాయము చేయుటకు తీర్మానించుకొనినారు.

రైల్వే అధికారులు సమాధానము కుదుర్చుకొనుట కిష్టపడనిచో యీ సమ్మె లైనపనివాండ్రకును నాగంగుపనివాండ్రకును కూడ ప్రాకునని భయముకలుగుచున్నది.

కలకత్తాలో నున్న ఇండియా యంతయు ప్రధానమగు రైల్వే పనివాండ్ర యూనియను ఆఫీసువారు, ఎప్పుడో ఒకరోజు ఇండియా అంతటను రైల్వేపనివాండ్రు సమ్మెగట్టవలసి వచ్చుననియు ఆర్థిక దుస్థితియని రైల్వే కంపెనీలవారందరును పనివాండ్రను తీసివేయ దలచియుండుటచేతనే యిది సంభవించుననియు తెల్పుచున్నారు.

ఆంధ్రులరాయబారులు రాజప్రతినిధిని సందర్శించుట

ప్రత్యేకమైన ఉత్కళ రాష్ట్రమును నిర్మించువిషయమును పరిశీలించుటకై కొంత కాలము క్రిందట ఒరిస్సా కమిటీ నియమింపబడియుండెను. ఆ కమిటీవారు పర్లాకిమిడి తాలూకా, బరంపురము పట్టణము బరంపురం, ఛత్రపురం తాలూకాలలోని కొన్ని ప్రాంతములను నూతనముగా నిర్మింప దలచిన ఉత్కళ రాష్ట్రములోనికి చేర్చుటకు శిఫారసు గావించిరి. యీప్రాంతములయందు ఆంధ్రులు యెక్కువగా నున్నారు. గనుక వారిని ఉత్కళ రాష్ట్రములో చేర్చుటకు సమ్మతింపకైరి. ఈ విషయమున అనేకచోట్ల తమ యభిప్రాయమును వెలిపుచ్చుటకు ఆంధ్రులు సభలు జరిపియుండిరి.

ఈ సభ లన్నిటియందును తేలిన ఆంధ్రాభిప్రాయమును అందులకు తగిన కారణములతో గూడ వైస్రాయి గారికి దెల్పుటకు కొంతమంది ఆంధ్రనాయకులు బొబ్బిలి రాజాగారి నాయకత్వమున అక్టోబరు ౨౧ న తేదినాడు న్యూఢిల్లీకి పోయిరి.

రాజప్రతినిధిగారు వారి వాదముల నంతయు శ్రద్ధతో విని తా మీవిషయమున యిప్పటికే యే అభిప్రాయమును నిశ్చయించుకొన లేదనియు ఆంధ్రుల వాదమునంతయు తక్కిన ఉత్కళుల వాదములతో సహా ఇండియా సహాయకార్యదర్శిగారికి తెలియజేసెద మనియు జెప్పిరి. అంత్యనిర్ణయము రౌండు టేబిలు సమావేశములోనే జరుగవచ్చునని చెప్పిరి.

అమెరికా పరిస్థితులు

నౌకాదళమును పెంచరాదను ఒడంబడికను మార్చి వరకు విస్తరింప జేయుటకు అమెరికా ప్రభుత్వమువారు నిశ్చయించిరి.

అస్పృశ్యతా నివారణము

గుంటూరు జిల్లాలోని అప్పికట్లలో శ్రీయుతులు మాగంటి బాపినీడుగారి నాయకత్వమున హరిజనులును సవర్ణులును భజనచేయుచు బయలుదేరి అన్ని భావులలోను అస్పృశ్యులచే నీరుతోడించిరి. అదియునుగాక సవర్ణులు హరిజనుల బావులలోని నీళ్లుతోడుకొని త్రాగిరి.

తిరువాన్కూరు సంస్థానమునకు నూతన సంస్కరణములు

జన్మదినోత్సవసమయమున మహారాజాగారి

ప్రకటనము

త్రివేండ్రము, అక్టోబరు ౨౫:—

ఈ రోజున మహారాజాగారి జన్మదినోత్సవసమయమున తిరువాన్కూరు సంస్థానమునకు ఉదారములగు సంస్కరణములు ప్రకటింపబడినవి. ఈప్రకటన గతసంవత్సరమీరోజున మహారాజాగారు చేసిన వాగ్దానమును చెల్లించుచున్నది. ఇంతవరకును శ్రీమూలము అసెంబ్లీ విజ్ఞప్తుల నంపుకొనుసభయై యుండెను. ఈప్రకటనవలన అది శాసనసమ్మతము లు చేయబడిన కొన్ని నూతనాధికారములను పొందగలదు, ప్రభుత్వమునకు కావలసిన ద్రవ్యమును యిచ్చుటకు సమ్మతించుటకును శాసనములను విధించుటకును, ప్రభుత్వమువారిని రాజ్యపాలనవిషయములనుగూర్చి ప్రశ్నించుటకును, తీర్మానములను ప్రతిపాదించుటకును అధికారము కలదియగును. మరియు యీయధికారము అంతయు, కొన్నినిర్బంధములకు లోనైన ఒక కౌన్సిలుచే అనుభవింపబడుచుండెను. ఇపుడాకౌన్సిలు ఉన్నతశాసనసభగా మార్చబడినది. అధికారమునందు అది క్రింది శాసనసభకు సమానమైయుండును.

రెండుశాసనసభలయందును అనధికారసభ్యులే ఎక్కువ గాయుందురు. ఎన్నికలు మునుపటివలెనే సంయుక్త నియోజకవర్గపద్ధతిననుసరించి జరుగుచుండును. అల్పసంఖ్యాకులకును, [illegible] ప్రాతినిధ్యము లేని సంఘములకును తగినంత ప్రాతినిధ్యము లభించుటకు యేర్పాటులు గావింపబడినవి. ౧౯౨౨ వ సంవత్సరమునుండి ఎట్లో అట్లే యిప్పుడును స్త్రీపురుషులతో సమానముగా నియోజకాధికారము గల్గియుందురు.

నేటివరకును విన్నపముల నంపుకొను సభగానుండిన అసెంబ్లీ (యిప్పటి క్రిందిశాసనసభ) నూరుమంది సభ్యులు కలదైయుండెను. అందులో ఒక్కొక్కసభ్యుడును సంవత్సరమునకు రెండువిన్నపములను పంపుకొను నధికారము గల్గియుండెను. ఈసభయందు యిప్పుడు ౭౭ సభ్యులుమాత్రమే యుందురు. ఇందువలన సదరు సభ చేయవలసినపనులు మరింత తొందరగాను జరుగుటకు వీలుండును.

ఈ ౭౨ మందిలో ౪౯ మంది ప్రజలు ఎన్నుకొను అనధికారప్రతినిధులు ౧౨మంది ప్రభుత్వమువారెన్నుకొను, అనధికారసభ్యులు ౧౨ మంది ప్రభుత్వమువారు నియోగించు అధికారసభ్యులు ౪౯ మంది ప్రజాప్రతినిధులలో ౪౩ మంది సంస్థానములోని వివిధప్రదేశములనుండి ఎన్నుకొనబడుదురు; ఒకరు తోటలయజమానులచే ఎన్నుకొనబడుదురు. ఇద్దరు జంబూద్రిజమీందారులచే ఎన్నుకొనబడుదురు; మిగిలిన యిద్దరును వర్తకము పరిశ్రమలు వీనియజమానులచే యెన్నుకొనబడుదురు.

ఉన్నతశాసనసభయగు లెజస్లేటివు కౌన్సిలులో పూర్వము ౨౦ మంది సభ్యులుండిరి. అందులో ౧౫ మంది అధికారేతరసభ్యులైయుండిరి ఇపుడు మొత్తము ౩౭ మందిసభ్యులుందురు. వారిలో ౨౨ మంది ప్రజలెన్నుకొను అధికారేతర సభ్యులుగానుందురు. ౫ మంది ప్రభుత్వమువారెన్నుకొను అనధికారసభ్యులు; ౧౧ మంది ప్రభుత్వమువారు అధికారవర్గమునుండి ఏరుకొనుసభ్యులు ౨౨ మంది ప్రజాప్రతినిధులలో ౧౬ మంది మాత్రము సంస్థానమందలి వివిధప్రదేశములనుండి ఎన్నుకొనబడుదురు; ఒకరు తోటయజమానులచే యెన్నుకొనబడుదురు; ఒకరుజంబూద్రిజమీందారులచేతను ఒకరు నగరపాలకుల తరఫునను ఎన్నుకొనబడుదురు.

మహమ్మదీయుల ప్రతినిధులసంఖ్య నిర్ణీతముగానుండదు. మొదట మహమ్మదీయులు తమ్మునభ్యులను తామే యెన్నుకొందురు. తర్వాత వారు శాసనసభాసభ్యులగుటకు ఏమియు ఆటంకము లేదు.

౫ రూపాయలు భూమిశిస్తునుగాని ఒకరూపాయ మునిసిపాలిటీ పన్నుగాని కట్టు పట్టణవాసులును ౩ రూపాయలకిస్తు చెల్లించుగ్రామవాసులును, విశ్వవిద్యాలయముల పట్టభద్రులును క్రిందిశాసనసభకు ప్రతినిధుల నెన్నుకొను యధికారముగల్గియుందురు. ౨౫ రూపాయలు శిస్తుకట్టువారును ౧౦ సంవత్సరములు జరిగిన పట్టభద్రులును, ౨౫ సంవత్సరములు [illegible] యుండ్లవయస్సుగల్గియుండినచో ఉన్నత శాసనసభకు ప్రతినిధులను పంపు అధికారముగల్గియుందురు.

సాధారణముగా అసెంబ్లీయును, కౌన్సిలును ఒకసారి ఎన్నుకొనబడినతరువాత ౪ సంవత్సరములవరకుండును. దివానుగారు కౌన్సిలు ప్రసిడెంటుగానుందురు. అయినను ఎప్పుడును పనిజరుపుటకు అసెంబ్లీయే ఒకడిప్యూటీ ప్రెసిడెంటును ఎన్నుకొనుఆచారము అవలంబింపబడును. దివానుగారు రెండుశాసనసభలలోను ఉపన్యసింపుటకు అధికారము గల్గియుందురు.

రాజ్యముయొక్క [illegible] అంచనాపట్టిక రెండు శాసనసభలుకలిసిన సభలో ఏర్పడుచుండును. అసెంబ్లీ మొదట చర్చజరిపి తనువాత ఖర్చుఅగువలసిన మొత్తములకు తమసమ్మతిని దెల్పును. అసెంబ్లీ అంచనాపట్టికలోని యేమొత్తమునుగాని పూర్తిగా నిరాకరించుటకైనను ఆమొత్తములోని వివరములను కొన్ని టిసిమాత్రము నిరాకరించుటకైనను అధికారము గల్గియుండును. కౌన్సిలులోకూడా చర్చ జరుగవచ్చునుగాని సమ్మతి దెలుపుసమయమున అంచనాలోని మొత్తమును భాగముచేసి కొంతనాకరించుటకు అధికారముండదు. ౪ డుశాసనసభలకు ప్రతికూలాభిప్రాయమేర్పడినపుడు రెండుసభలనుండి సమానసంఖ్యాకులగు సభ్యులను కొందరిగ్రహించి ఒకసభచేయబడును, ఆసభతీర్మానము అభిప్రాయగును. శాసనము నెరుపటయే సభయందైనను ప్రవేశపెట్టబడవచ్చును. ప్రశ్నలను నోటీసునిచ్చినసభ్యుడేగాక యితరులుగూడ నోటీసిచ్చినవిషయములపై ప్రశ్నలడుగవచ్చును. ఇంతవరకును ౧౨౫ రూపాయలకు పైబడ్డజీతములకు శాసనసభయొక్క సమ్మతి యనవసరమైయుండెను. ఇపుడు ౫౦౦ రూపాయలవరకు శాసనసభసమ్మతి నిరాకరణలుచెల్లును.

ఇంతవరకు ౧౭ పరిపాలనవిషయములకు ప్రభుత్వమువారు శాసనసభచర్చకు యిచ్చుచుండెడివారుకారు ఇపుడు ఆసంఖ్య నాల్గింటికి దింపబడినది. ఇపుడుశాసనసభ చర్చించుటకు అక్కరలేనివిషయములలో ముఖ్యమైనవి, సముద్రపు రేవులు, సంస్థానముయొక్క విరాళములు, చెలామణీ నైన్యములు.

(అసోసియేటెడు ప్రెస్సు)

మూడవ రౌండుటేబిలు ప్రతినిధుల పేర్లు

దొరతనమువారి ప్రకటన

మూడవ రౌండుటేబిలు సభ నవంబరు ౧౫ వ తేదిని గాని తర్వాంతమునగాని లండనులో జరుగును. ఆసభకు ప్రధానమంత్రిగారినుండి ఇండియాలో ప్రతినిధులకు ఆహ్వానములు వచ్చినవి.

సంస్థానాధిపతులకు వచ్చిన ఆహ్వానములలో వారు స్వయముగాగాని వీలులేనిచో వారిపక్షమున మాటలాడుటకు అధికారముగలవారిని పంపవచ్చునని తెలుపబడెను.

సంస్థానాధిపతుల ప్రతినిధులు

౧. బరోడా—రావుబహదరు వి. టి. కృష్ణమాచారిగారు
౨. భోపాలు—రాయిబహదరు రాజా అయోధ్య నారాయణ విసార్యాగారు
౩. బికనీరు—సర్ మానూభాయి మెహతాగారు
౪. హైదరాబాదు—నవాబు సర్ మహమదు అక్బరు హైదరీగారు
౫. కాశ్మీరు—వజాహతు హుస్సేనుగారు
౬. కొల్హాపూరు—రావుబహదరు డి. వి. సుర్వేగారు
౭. మైసూరు—సర్ మీర్జా మహమదు యిస్మాయిలుగారు
౮. నవనగరు—రష్బ్రూకు విలియమ్సు గారు
౯. పాటియాల—నవాబు లియాఖతు హయితుఖానుగారు
౧౦. జయపూరు, జోధపూరు, ఉదయపూరు—సర్ సుకదేవ ప్రసాదుగారు (మూడు సంస్థానములకు కలిపి ఒకే ప్రతినిధి)
౧౧. చిన్నసంస్థానముల కమిటీకి—సర్ ప్రభాశంకర్ పట్టణీగారు
౧౨. ఇవి గాక సంస్థానములవారికిని తిరువాన్కూరు సంస్థానమువారికిని గూడ ఆహ్వానములు వచ్చినవి.

బ్రిటిషు యిండియా ప్రతినిధులు

౧. డాక్టరు బి. ఆర్. అంబేద్కరుగారు (హరిజనుల ప్రతినిధి)
౨. ఎన్. సి. కేల్కారుగారు (హిందూమహాసభ ప్రతినిధి)
౩. బొబ్బిలిరాజా ౪ సర్ ఏ. పి. పాత్రో ౫ దివాను బహదరు ఏ. రామస్వామి మొదలియారుగార్లు (మద్రాసు ప్రెసిడెన్సీవారు)
౬. సర్ తేజబహదరు సప్రూ.
౭. ఎం. ఆర్. జయకరు ౮ సర్ కావస్జీజహాంగీరు (ఆలిండియా లిబరలుపార్టీ ప్రతినిధులు)
౯. సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసుగారు (వాణిజ్యసంఘ ప్రతినిధి)
౧౦. ఆగా ఖాను ౧౧. ఏ. హెచ్. ఘజనవి
౧౨. సర్ మహమదు యిక్బాలు.
౧౩. డాక్టరు షఫతు అహమదుఖాను
౧౪. చౌదరీ జాఫరుల్లాఖానుగార్లు (మహమ్మదీయ ప్రతినిధులు)
౧౫. సర్ హ్యూబర్టు కార్ ౧౬ కల్నలు సర్ హెన్రి గిడ్నీగార్లు (పాశ్చాత్యుల ప్రతినిధులు)
౧౭. పండిత నానకుచందు ౧౮ సర్దారు తారాసింగు (పంజాబు ప్రతినిధులు)

బ్రిటిషు యిండియాలో మరియొకరికో యిద్దరికో ఆహ్వానము రావచ్చును.

బ్రిటిషు పార్లమెంటరీ పార్టీల ప్రతినిధులపేర్లు ముందు ప్రకటింపబడును.

ప్రకటన

చ. ౨౧ అజూర్ ౧౩౪౨ ఫసలీగల గోలకొండ పత్రికలో చ. ౧౭ వ అజూర్ ౧౩౪౨ ఫ తేదిగల ప్రకటనలో మన్నె రాగమ్మ హైదర్గూడ కులనాయకురాలు తనకు తెలియకుండగనె కట్టెలమండి మద్దికుంట శివరాజ్ వగైరా పదముగ్గిరికి బహిష్కారము చేసినట్లు ప్రకటింపబడినది తనకు యెట్టి సంబంధము లేదని వ్రాసినది. గాని నిజముగా ఆమెయొక్క వేలిముద్రగల బహిష్కారపత్రిక భాగ్యనగర ముద్రాక్షర శాలయందు యున్నది. మన్నె రాగమ్మ తన వేలిముద్రగల అసలు పత్రికను గనకు యివ్వవలసినదిగా సదరు భాగ్యనగర ప్రెస్సువారిని కోరియుండెను గాని సదరు పత్రము పొందుటకు తిరిగి రాలేదు. కట్టెలమండి కులస్థులకు హైదర్గూడ కులస్థులకు విరోధ భావములు కలిగించినది యీ మన్నె రాగమ్మ కులనాయకురాలై అయియున్నది.

హైద్రాబాదు ౨౫-౧-౪౨ } తుప్పరి చంద్రయ్య, కట్ట పోచయ్య

స్వరాజ్యాందోళన పరిస్థితులు

డాక్టరు ఆలం గారు ... ఆసుపత్రిలో ప్రవేశపెట్టబడినప్పటినుండి వారికి యిన్ఫ్లుయంజా జ్వరమువచ్చి ౧౭వ తేదినాడు తగ్గినదని సర్కారువారు ప్రకటించిరి. ౧౫వ తేది ఉదయం జ్వరము ౧౦౪ డిగ్రీలనుండి ౧౦౦ కి తగ్గెను. వారి బరువు చాలతగ్గినది. మూత్రకోశము వుబ్బియున్నదట. వారికి పరిచర్య చేయుటకు అనుమతి యివ్వబడినవారి భార్య వారిని ప్రజలు విడుదల చేయుటకు గవర్నమెంటువారిని కోరకూడదని తెలుపుచున్నది. వారిజీవితమునకు గవర్నమెంటువారే బాధ్యులుగ నుండవలెనట.

లక్నో జైలులో నున్న శివప్రసాద గుప్తగారికి తటాలున పక్షవాయువు తగిలెను. ౧౫వ తేదినాడు రాత్రి ౧౦౧ డిగ్రీల జ్వరముండెను. వారు చాలా శక్తిహీనులై యున్నారు. వారి భార్య సందర్శించుట కనుమతి యొసగబడలేదు.

ఆంధ్రరాష్ట్రమునకు రెండవ డిక్టేటరుగానుండి గతఫిబ్రవరి మాసములో ఒకసంవత్సరము కఠినశిక్ష విధింపబడిన శ్రీమతి సుభద్రమ్మగారు వేలూరు స్త్రీల జైలునుండి అగస్టులో మధుర జైలుకు మార్చబడినట్లును, అప్పటినుండి ఆమె అస్వస్థురాలుగానున్నట్లును, ౧౦ రోజులు జ్వరము కాయుటచే ఆమె జిల్లాగవర్నమెంటు ఆసుపత్రికి కొనిపోబడి, యిపుడచట చికిత్స నొందుచున్నట్లును తెలియుచున్నది.

డక్కా జిల్లాయందలి కౌతుఖాన్ మహావీర మండలిని కౌతుఖాన్ మహిళా సమితిని అక్రమ సంఘములని ప్రభుత్వమువారు ప్రకటించిరి.

హైదరాబాదు (సింధు) లో కాంగ్రెసు కరపత్రములను పంచిపెట్టినందులకు ఇరువురు వాలంటీర్లకు ఒకసంవత్సరము కఠినశిక్ష విధింపబడెను.

కడలూరు జైలునుండి ౧౫వ తేదినాడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు విడుదల చేయబడిరి.

గతజూను ౯వ తేది రాత్రి గుడివాడసమీపమున దూదలవారి పాలెంవద్ద టెలిగ్రాఫు తీగె నరికెనని అరెస్టుచేయబడిన మోటూరి వెంకటచలపతిరావుగారు వదలివేయబడినారు, కేసు విచారించిన మేజిస్ట్రేటుగారు ప్రాసిక్యూషను సాక్ష్యము నమ్ముటకు వీలులేదని చెప్పిరి.

లక్నోలో ౧౫వ తేదినాడు కాంగ్రెసు కరపత్రములు పంచినందుకు ౫గురు అరెస్టు చేయబడిరి. ఉనావుహార్దాయి జిల్లాలలో పైన్లు నావిపందులకు ౪౪ గురు వాలంటీర్లు అరెస్టయిరి.

జవహర్లాలు నెహ్రూగారు శిక్షాకాలసమాప్తి అయినందున విడుదల చేయబడిరి.

కాశీ పురుషోత్తమ టాండనుగారు కూడా విడుదల చేయబడిరి.

క్రొత్త ఢిల్లీలో తపాలాపెట్టెలలో ఘాసిద్రవము ను పోసిరని ... మందిపైన కేసు తేబడెను. భట్టాచార్య అనువారు తప్ప మిగిలినవారందరు నేరస్థులమని యొప్పుకొనిరి. వారినే, యస్. సి. చెటర్జీ యన్. ఘోషుగార్లపై తంతి తీగెలను నరికినారని మరొక నేరము మోపబడెను. ఇద్దరు నేరము నంగీకరించిరి.

౧౬వ తేదినాడు మద్రాసులో రాజుకు జబల ... కాంగ్రెసు వాలంటీర్లు విదేశ వస్త్రదుకాణముయెదుట తీవ్రముగ పికెటింగు చేసిరి. పోలీసు వారు ౧౦మందిని నిర్బంధింపబడిరి.

బెంగాలు రాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు డిక్టేటరగు బిపినబిహారి సేనుగారు అరెస్టయి కలకత్తాకు తేబడిరి.

౨౧వ తేదీన బొంబాయిలో నరోత్తము గిరిధర కంపెనీవారి ఔషధ దుకాణమును పికెటింగు చేసినందులకు ౧౭ మంది అరెస్టు చేయబడిరి.

కొలాబా జిల్లా రాజకీయ సమావేశమున అరెస్టయిన ౬గురికి ఒక్కొక్క యేడాది ఖైదుశిక్ష విధింపబడెను.

మీరటులో రాజేంద్రపాలు అను యువకునికి ఒక గాలిపిస్తోలు నుంచుకొనెను అను అయుధ శాసనముక్రింద ౧౨ నెలలు కఠినఖయిదు విధింపబడెను.

౨౧వ తేదినాడు ధర్సనదాడి రోజును స్మరింపజేయుటకై కాంగ్రెసు వాలంటీర్లు ఒక బండెడు నిషిద్ధలవణమును వీధులకు తెచ్చిరి. పోలీసులు దానిని వశపరచుకొనిరి. ఊరేగింపు జరుపబోవగా ౩గురు వాలంటీర్లు అరెస్టయిరి. పోలీసులొక యింటిని సోదాచూచి నిషిద్ధలవణ పొట్లములను, నిషిద్ధ సారస్వతమును సంగ్రహించిరి. ఆ యింట్లోనున్న వీరంజీ అనువానిని ముగ్గురు కాంగ్రెసు వాలంటీర్లను అరెస్టుచేసిరి.

లక్నో జిల్లా ఉనావు తహసీలు ... సంఘ నియంత పండిత రామనాథగారికి ౬ నెలల కఠినఖైదు విధింపబడినది. వీరు జిల్లా రాజకీయసభ నేర్పాటుచేసిరట. ఈసభనుగూర్చి కరపత్రములు పంచినందుకు పలువురు వాలంటీర్లు అరెస్టుచేయబడిరి.

హాన్వెలు డిప్టికలెక్టరు, కౌండిన్యగారు తాను బంగాళా సమీపమునరోడ్డులో మిఠాయి పోవుచుండగా నెవరోవచ్చి నిట్టనిలువుగా వతనిపై కాల్చిరి. కౌండిన్యగారు తప్పుకొనిరి. జవానులిద్దరు పట్టుకొనిపట్టి రివాల్వరు బడిచికొనిరి, కాని అతడు చిక్కకపారిపోయెను,

భీమవరంలో సబిన్స్పెక్టరుగారు తనికెళ్ల చలపతిరావుగారి యింటినిసోదాచేసి కొన్ని అచ్చు కరపత్రములను తీసుకొనిరి. శివరావుపేటలో అల్లూరి అచ్యుత రామరాజుగారి యిల్లు కూడ సోదా చేయబడెను. కొన్నికవర్లను పోలీసులు దాఖలుజేసికొనిరి. ఇట్లే కుమదవిల్లిలో సాగి నారాయణరాజుగారి యిల్లున్ను సోదా చేయబడెను. కాని ఏమిదొరకలేదు.

అలిపూరు సెంట్రలు జైలు దక్షిణపుగోడమీదుగా జాతీయ దినపత్రిక నొక దానిని లోపలికి విసరినందులకయి లిప్ మోహనదాసునకు ౬ వారములు కఠినఖైదు విధింపబడెను.

కలకత్తాలో క్లైవువీధిలో విదేశీ బ్యాంకులముందుగా ఊరేగింపు తీసికొని పోయినందులకు ౧౧ మంది యువకులు అరెస్టుచేయబడిరి హౌరా సేవాదళమునకు తోడ్పడినందులకు ఆరుగురు మూడేసినెలలు ఖైదుశిక్ష విధింపబడిరి

బొంబాయి దావాబజారు కాల్బదేవిలో పైకి బదుకాణమును, జావేరిబజారులో బంగారు దుకాణములను పికెటింగు చేసినందులకు ౧౬ మంది వాలంటీర్లు అరెస్టుచేయబడిరి. ౧౧ మంది వాలంటీర్లకు ఆరేసినెలలు కఠినశిక్ష విధింపబడెను. కరపత్రము లమ్ముచుండగా ౮గురు వాలంటీర్లరెస్టు చేయబడిరి. పరాయిసీమల టపాకాయల నమ్ము అంగళ్లను పికెటింగు చేసినందులకు ౧౨ గురు వాలంటీర్లు అరెస్టయిరి.

శాసనోల్లంఘనోద్యమము చేరి ఈసంవత్సరారంభమునుండి యిప్పటికి ౬౭౩ మంది లక్నో పురమున శిక్షితులైరి.

అలహాబాదు హైకోర్టులో కాంగ్రెసు వాలంటీర్ల దుడుకు

౨ వ తేదీన హైకోర్టులోనికి ఐదుగురు కాంగ్రెసు వాలంటీర్లు రహస్యముగావచ్చి జాతీయపతాకలతో కాంగ్రెసు ధ్వనములు సలుపుచుండిరి. పోలీసులు వీరిని అరెస్టుచేసిరి. కోర్టు నిరసన నేరమునకు కేసు పెట్టబడెను, ఎందులకట్లు చేసితిరని ప్రశ్నింపగా ఒకరు గాంధిగారి ఆజ్ఞయనెను, ఇంకొకరు పండ్రెండేండ్లకుఱ్ఱవాడు వలంటీరుగా పనిచేయుటే తన యుద్యోగమనెను, వీరందఱు దోషులని నిర్ధారించి న్యా॥ కింగుగారు ౨౦౦ రు॥ లు జరిమానా చెల్లింపనిచో ఒకనెల విక్షఖైదు ముగ్గురికి విధించెను, పన్నెండేండ్ల బాలునకు ౧౦౦ జరిమానా, లేక ౧౫ రోజులు ఖైదు విధించెను,

---

జపాను తన యుద్ధనౌకల వదలుట కిష్టపడదా?

టోకియో; నవంబరు 1—

జపాను ప్రభుత్వమునందు యుద్ధ నౌకల విషయములను నిర్వహించు మంత్రిగారు ప్రాతివాని స్థానమున 8500 టన్నుల క్రూయిజర్లను, విమాన సామగ్రిని గొనిపోవుటకు 8000 టన్నులుగల ఒక నౌకను, 7 డిస్ట్రాయర్లను, 6 జలాంతర్గ మనములు గల నౌకలను ౪ సంవత్సరములలో నిర్మింపబూని అందుకు అనుమతి పొందుటకు యత్నించుచున్నాడని తెలియుచున్నది. ఇందుకు మొత్తముమీద 5 కోట్ల 60 లక్షల పౌనులు ఖర్చు అగునట. అసలు యుద్ధనౌకాధికారి మర్యాదకు ఈ వదంతి యుబద్ధమనినాడు. (అ. ప్రె.)

మదరాసు జస్టిసు పక్షమునందు భేదములు

తంజావూరునందు బ్రాహ్మణేతర సభ భగ్నమైనదాదిగ జస్టిసు పక్షమునందు భేదము లంతకంతకు హెచ్చుచునే యున్నటుల వార్తలు వచ్చుచున్నవి, గవర్నరుగారి మునిస్వామినాయుడుగారును వారి ప్రతిస్పర్థిగారును సంవర్శింపిన తరువాత భేదములు మరింత హెచ్చెను. జస్టిసు పక్షనాయకత్వ విషయమున భేదాభిప్రాయము లింక నట్లే యున్నవి, ఇపుడు మంత్రివర్గములో నున్న జస్టిసు పక్షస్థులలో ఒక్కరొక్కరిపై వారికి ప్రతికూలురగువారు దరు విశ్వాసరాహిత్య తీర్మానమును ప్రవేశపెట్టి జస్టిసు పక్ష కౌన్సిలు సభ్యుల్లో చరించవలెనని చూచుచున్నట్లు తెలియుచున్నది, ఇంతలో జస్టిసు పార్టీవర్గమున్న సభవారు బొబ్బిలి రాజాగారిని పార్టీనాయకునిగా నేర్పరుచుకొనుటకు అనుకూలురై యున్నారు (అ, ప్రె,)

స్థానికవార్తలు

శ్రీకృష్ణదేవ రాయాంధ్రభాషానిలయము

ముప్పది యొకటవ

వార్షిక నివేదనము

సభ్యులు

ప్రారంభమున ౨౧౧, చేరినవారు ౪౭; చాలించు కొన్నవారు ౪౨, సంవత్సరాంతమున ౨౧౬,

ఇందు స్త్రీలు మొదటి తరగతియందు ౩, రెండవతరగతియందు ౬, మూడవ తరగతియందు ౧౯ మొత్తము ౨౮ కలరు.

ఈ క్రిందిపత్రికలు నిలయముపక్షమున తెప్పింపబడుచున్నవి:—

ఆంధ్రపత్రిక—దైనిక. గోలకొండపత్రిక—అర్ధవార. సమదర్శిని—అర్ధవార. కృష్ణాపత్రిక వార. త్రిలింగ వార. భాగ్యనగర పత్రిక పక్ష. భారతి మాసిక. గృహలక్ష్మి మాసిక. ఆరోగ్య ప్రకాశిక మాసిక. రెడ్డిరాణి మాసిక. దానము చేయబడుచున్న పత్రికలు.— అమృతబజారుపత్రిక (ఇంగ్లీషు అర్ధవార) ముత్యాల వాసుదేవరావుగారు. హైదరాబాదు బులిటిన్ (ఇంగ్లీషు దైని) అరుమల కృష్ణశర్మగారు. దేశసేవ (ఆంధ్రవార) ప్రకాశకులు.

నివేదిక సంవత్సరమున ౧౩౧ గ్రంథములు కొనబడినవి ౧౭ దానముచేయబడినవి మొత్తము చేర్చినగ్రంథముల సంఖ్య ౨౧౯.

ఈ నివేదిక సంవత్సరమున చేర్చినగ్రంథముల వివరము దిగువను చూపబడినది:—

పద్యాత్మకములు ౩౧. వచనకావ్యములు ౪౨. నాటకములు ౨౬. నవలలు, కథలు ౯౯, చరిత్రలు ౧౪, శాస్త్రములు ౯. ప్రత్యేక గ్రంథములు ౬. గ్రంథములు ౧౫. సంస్కృతగ్రంథములు ౫. సిపాయిలు ౧౩. ఇంగ్లీషు ౧౭,

నివేదిక సంవత్సరాంతమున నిలయమునందు నిలువ తేలినగ్రంథములు:—

ఆంధ్రగ్రంథములు, ౩౦౧౦, సంస్కృతగ్రంథములు (నాగరలిపి) ౪౦౪, ఇంగ్లీషుగ్రంథములు ౨౩౨, ఉరుదు గ్రంథములు ౧౪, అరవ గ్రంథములు ౧౩, హిందీగ్రంథములు ౨, కన్నడ గ్రంథములు ౩.

గ్రంథపఠనము

గ్రంథములను చదివిన సభ్యులు౧౯౦,చదివిన గ్రంథములు౩౭౪౬

ఆర్థికవిషయములు

సంవత్సరారంభమున నిలువ ౨౩౧-౨-౧౪-౩. ఆదాయము ౪౨౦౬-౧౦-౭ వ్యయము ౬౧౫౦-౦-౦, సంవత్సరాంతమున నిలువ ౪౬౯-౯-౧౦, తోసివేసిన చందాధనము ౧౪౦-౧౪-౦, రావలసిన చందా ౭౧౩-౭-౦,

నిలువ ధనములో నివేదికాంతమున

ఆంధ్రబ్యాంకులో ౩౧౧-౧-౬. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ౧౧౫-౧-౨-౬, కార్యదర్శివద్ద నిలువ ౫-౨-౧౧-౧౦, మొత్తము... ౪౬౯-౯-౧౦.

విరాళములు

శ్రీశ్రీ జటప్రోలు మహారాణీగారు నిలయముపక్షమున చేయబడిన విన్నపమాలించి రు ౨౦౦ లు విరాళము దయచేసియున్నారు.

శ్రీశ్రీ పింగిలి కోదండరామరెడ్డి, దేశముఖు కంఠాత్మకూరుగారు రు ౧౫౦ లు విరాళము దయచేసియున్నారు.

ప్రక్కయిల్లు

నిలయము యొక్క ప్రయోజనము దినదినాభివృద్ధి జెందుటయు. స్థలసంకోచమునుగమనించియునిలయమునకు ఉత్తరమైపునున్న గృహమును, నివేశనస్థలమును కొనవలయునని, చాలకాలమునుండి సంకల్పముండియుండెను, సదరు గృహము విక్రయమునకు వచ్చినందున, ఏత దవకాశమును గైకొని, ౨౫౦౦ లకు గృహయజమానులగు మాల్వీమహమ్మదు ఉకీలుసాహేబుగారివద్ద క్రయముచేసి విక్రయ దస్తావేజు వ్రాయించుకొని రెసిడెన్సిబజారు రిజిస్ట్రారుగారి ఆఫీసులో ౪౬ నెంబరు దస్తావేజుగా ౧౯౩౨ మార్చి ౩. తారీఖున రిజిస్టరు చేయించుకోబడినది

ఈగృహమును క్రయముచేయు సందర్భమున శ్రీయుత పింగిలి కోదండరామరెడ్డిగారు చూపిన యభిమానము, చేసిన సహాయము మిక్కిలి ప్రశంసనీయము.

ఉపసంహారము

ఈ నిలయమునకు విరాళములొసంగియు, ఈ సంస్థ నాదరించిన మహాశయుల కందరకును నిలయము పక్షమున వందనములు సమర్పించుచున్నాను.

కడపటిమాట నిలువచేసిన ద్రవ్యము దాదాపుగ నంతయు క్రొత్తయింటి క్రయము చేయుటలో వ్యయమైనది. క్రొత్తయింటికొరకు ప్రత్యేక విరాళములను సంపాదింపవలెననుకొంటిమి, కాని అదియంత కార్యకారి కాలేదు, ఇంత పెద్దసంస్థకు ఇప్పుడున్న మూలధనము లెక్కలోనిదికాదు. కావున విద్యా సంపన్నులు, లక్ష్మీ సంపన్నులు అభిమానము వహించి నిలయపు కోశమును వృద్ధిచేయుటకు పరమేశ్వరుడనుగ్రహించుగాక యని ఆశించుచున్నాను.

పనస తొనలకంటె బటిక బెల్లముకంటె
నరటిపండుకంటె నమృతరసము
కంటె తియ్యనైన కపురంపు బలుకుల
తెలుగుతల్లిమనకు కెలిమిగోలుతు.

ఆదిరాజు వీరభద్రరావు,
గౌరవ కార్యదర్శి

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

క్రొత్త కార్యనిర్వాహకవర్గము

౧౯౩౨ అక్టోబరు ౨౧ శుక్రవారమునాడు సమావేశమయిన మహాజనసభయందు ఈక్రిందివిధముగా కార్యనిర్వాహకవర్గము ౩౨ వ సంవత్సరమునకుగాను (౧౯౩౨-౧౯౩౩) ఎన్నుకోబడెను.

అధ్యక్షులు

శ్రీ రాజా నాయని వెంకటరంగారావు బహద్దరుగారు మునగాల సంస్థానాధీశులు.

ఉపాధ్యక్షులు

౧. శ్రీయుత పింగిలి కోదండరామరెడ్డిగారు. దేశముఖు కంఠాత్మకూరు.

౨. శ్రీయుత వేలూరి రంగదామనాయుడుగారు ప్లీడరు ఇంజనీరు.

కార్యదర్శి

శ్రీయుత ఇల్లిందల సీతారామరావుగారు ఎం. ఎస్సి

సహాయ కార్యదర్శి

శ్రీయుత బాపట్ల కృష్ణమూర్తిగారు

గ్రంథపాలకులు

శ్రీయుత తిరువల కృష్ణశర్మగారు

అనధికార సభ్యులు

౧. శ్రీమతి పండిటి వీరరాఘవమ్మగారు.

౨. శ్రీయుత ఆదిరాజు వీరభద్రరావుగారు

౩. శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు హైకోర్టువకీలు

౪. „ బూర్గుల రామకృష్ణరావుగారు,బి.ఏ.ఎల్.ఎల్.బి.

౫. „ ఓ. వి సుబ్బారావుగారు ఎం. ఏ. ఎల్ టి.

౬. „ కస్తూరి కృష్ణన్ రావుగారు.

౭. „ రాచకొండ సుబ్బారావుగారు. ఎం. ఏ, ఎల్.టి.

నల్గొండ నరసింహారావుగారు.
నర్సరు రాఘవేంద్రరావుగారు.

ఆడిటర్స్

౧. శ్రీయుత బర్మా నారాయణస్వామిగారు

౨. „ వై. వి. ఎల్ నారాయణరావుగారు.

ఉద్యోగములు

అక్టోబరు ౧౫ వ తేదినాడు వెలువడిన ఒక ఫర్మానామూలముగా జాయింటు సిటీకమీషనరగు మాల్వీ మహమ్మదు రహీముద్దీనుగారు అతీయతుడిపార్టుమెంటుకు కొంతకాలమువరకు అసిస్టెంటు డైరెక్టరుగా నియమింపబడిరి వారు ౨౨ వ తేదినాడు చార్జి తీసికొనిరి.

సెప్టెంబరు ౬ వ తేదినాడు రాజాబహద్దూరుజగన్నాథదాసుగారు అతీయతు డిపార్టుమెంటుయొక్క డైరెక్టరుగార్జు చాలించుకొనినప్పటినుండి నవాబ్ రసూల్ యార్ జంగ్ బహద్దూరుగారు వారిస్థానమున పనిచేయ నియమింపబడిరి

అక్టోబరు ౧౫ వ తేదినాడు వెలువడిన యొకఫర్మానా రవిన్యూపోలీసు విషయములకు సభ్యులగు కర్నలు ట్రెంచిగారు రెండు లేబిలు కొన్నరెన్నన్నందు పనిచేయుటకు యింగ్లండులోనున్నంతకాలము వారిస్థానమునపనిచేయుటకు టాస్కరుగారిని నియమించెను.

ఉద్యోగ కాలములందు హెచ్చింపు

మ॥ ఘ॥ నిజాము సర్కారు ప్రభుత్వమునందు ఆర్థిక విషయసభ్యులగు నవాబు సర్ హైదర్ నవాజ్ జంగ్ బహద్దూరుగారి ఉద్యోగకాలమును హెచ్చించిన సందర్భమున గౌరవమును తెల్పుటకై ఆర్థికవిషయ కార్యాలయమున్ను అకౌంటెంటు జనరల్ గారి కార్యాలయమున్ను, ౨౨వ తేదినాడు మూయబడియుండెను.

ఆనరబుల్ కర్నలు ట్రెంచిగారి ఉద్యోగకాలమును హెచ్చించినందులకై గౌరవమును తెల్పుటకు పోలీసుశాఖయొక్క డైరెక్టరు జనరలుగారి ఆఫీసున్ను పోలీసులకు శిక్షనిచ్చు పాఠశాలయున్ను ౨౨ వ తేదినాడు మూయబడియుండెను. సిటీపోలీసుకమీషనరుగారి కార్యాలయమున్ను రెవిన్యూశాఖయొక్క ఆఫీసున్ను ౨౪ వ తేది మూయబడెను.

ఉద్యోగము

సూపరింటెండింగ్ యంజనీరగు మెహరాలీ ఫజిలుగారు హైదరాబాదు మునిసిపాలిటీ కమీషనరుగా నియమింపబడినట్లు తెలియుచున్నది.

ప్రత్యేక దైనిక ప్లేగునివేదిక

ఈక్రింద యిచ్చియున్న సంఖ్యలు ప్లేగుప్రారంభమైనది మొదలుకొని నగరము, సదర్లాటు, పరిహద్దుగ్రామములు, సైన్యప్రదేశములు రెసిడెన్సి, సర్కారుకాంపులు—వీటిలో ఆయాతేదుల అర్ధరాత్రితో అంత్యమగు ౨౪ గంటలలో ప్లేగు తగిలినవారియొక్కయు ప్లేగువలన చచ్చినవారియొక్కయు మొత్తములను తెలియజేయును

	తగిలినది	చచ్చినది
౨౪-౧౦-౧౯౩౨	౧౨౦	౭౯
౨౫-౧౦-౧౯౩౨	౧౨౫	౯౦
౨౬-౧౦-౧౯౩౨	౧౨౭	౯౪
౨౭-౧౦-౧౯౩౨	౧౨౯	౯౭
౨౮-౧౦-౧౯౩౨	౧౨౯	౯౭
౨౯-౧౦-౧౯౩౨	౧౩౪	౯౯

తక్కువ ధరలకు

యెక్కువ వెలగల వస్త్రువులు!

యడ్సు వస్త్రములు యంత్రశాలలలో నేయబడి అచటనుండి నేరుగా చిల్లర అంగళ్లకును, స్టాకులుంచుకొను వాండ్రకును పంపబడుచున్నవి. ఈపద్ధతివలననే మరి యేటికిలేని వెలలు యడ్సువస్త్రములకుండుట సాధ్యమగుచున్నది.


ఈపద్ధతిన పనిచేయుటవలన కలుగులాభము నంతయు నీవుపొందుదువు. ఇంతకుముందు మధ్యస్థులకు పోవుచుండిన గొప్పగొప్ప లాభములు యిపుడు నీకువచ్చును.

అవి ధరలు అంతతగ్గియుండుటకు కారణము,

మావద్దనున్న స్టాకులలో నిర్లక్ష్యకొలది పద్దులు ఉన్నవి. వానిలో మేము ప్రత్యేకముగా రుచించువానిని మూటినిగ్రహించినాము. స్టాకులోనున్నను సరికీలన్నిటియొక్క నిజమైనవిలువలు ఒకేవిధముగా ఆశ్చర్యమును కలిగించును.


(క్రింద వేసినధరలు పాలీసిక్కా)

కోటుగుడ్డలు




అన్నిరకముల సరసకులను. బిట్టమైనగుడ్డలు అనేకతరహాలుగానున్నవి. పలువిధముల రంగులుగలవి. అవి చక్కగా సరిపోవును. హాయికలిగించును. ఉతికినను రంగుపోదు. ఇటువంటికోటులనే ఇతరులు సాధారణముగా గజకి ౧౧ అణాలకుపైగా అమ్ముచున్నారు. అయినప్పటికిని యీకోటులు గజకి ౧౦ అణాలంత తక్కువవెలనుండి యివ్వబడుచున్నది.

షర్టుగుడ్డలు




క్రొత్త రకములలో అందమైనవనకు నీకేమువంటిదికావలెనన్న అటువంటిది దొరకును. గజకి ౫ అ. ౩ పై. నుండి ఇటువంటివెల మరియెక్కడను దొరకదు.

కిటికీగుడ్డలు



కిటికీగుడ్డలకును, సామానులను కప్పుటకును ఇంకను ఇతరమైన వాటికిని ఎంచను చెప్పు. గ్యారంటీ నిజముగా వింత వెల. పట్టెలు గలది గజము ౧కి ౧౩ అ ౬. పైమాక్ లెనోగజము ౧కి ౫ అ. ౩ పై



యడ్సువస్త్రముల తక్కువధరలవలన లాభమునుపొందుడు

EDSU Fabrics

ED 16

యడ్సువస్త్రములు అల్లాఉడ్దీన్ బిల్డింగ్, పత్థరుగట్టి, హైదరాబాద్.

పల్లెటూరి ప్రజల నివేదనము

ఖమ్మంమార్కెట్టు

ఈపెద్దబస్తీ ఖమ్మం డివిజన్‌లోనిది. యిచ్చట అన్ని విధములయిన వమాకమాలు ఉన్నతోద్యోగులున్ను కలరు. గ్రామములో పలువిధములయిన విద్యావంతులు ధనవంతులు కలరు. ఇంతమంది ఉన్న తాధికారులు శిష్టాచార పరాయణు లుగల ఈ గ్రామంలో కూరగాయలు, కల్లు మాంసము మొద లగునవి విక్రయించుటకు మార్కెట్టులేదు. అంతాగక మేక యం.కసాయి దుకాణములకల్లుదుకాణములు ప్రత్యేకించి లేక పోవుటయేగాక మధ్యగ్రామంలో అంగడివెళ్లిగా మేకలతో పినవారు మేకలను, పశువులతో పినవారు పశువులను కసుపరు గై వాలేక మధ్యవీథికి ఇరుప్రక్కల తాళ్లకు వ్రేలాడగట్టి విక్ర యించుటము చూపరులకు చాలా అసహ్యముగా వుండుటయు, అక్కరకురాని ఎముకలను వీధిలో పారవైచుటచే ఎముకల కై గ్రామసింహముల పోరాటము జరుగుచుండును.

కొలిపాక వెంకటకిషన్ రావు
పాలకసభ్యుడు ప్రజాహితసమితి
కొడుమూరు

వేల్పూర్ భజనమండలి

ఇచ్చట శ్రీభారత భజనమండలి స్థాపించిన నాటినుండి సమూహభావముతో సక్రమముగ జరుగుచున్న సదరు భజన మం డలిపేరపన్ను క్షేత్రముండిన ఎవరేని శ్రద్ధతో కార్యము నిర్వ ర్తించువారు అనికొందరు భజనపరులు. మొన్నటి శ్రీ గణేశ చ తుర్థములో ముచ్చటించిరి. అట్టే ఆ శ్రీగుములోనే ఈసాలు పాలము దుకుగలా లానారసుది హ్యారాతు సహాసిల్లో జరిగెను ఆటిసందర్భమున భజనాభిమానులు తాలూకాకొనసోయిసవాల్ చేసికొని ఇచ్చట పట్వారి ఆలోచనవల్ల చాలవరకు రక ముపెరిగి తుదకు ౨౦౩ రు. సేబా సాధ్యార్థ భజనమండలివారి పేరటనే అయినందున కొరకులో సంతసము. ఈ సహాయ లుచందావల్ల పోగులయి సర్కారువారికి కట్టినారు. ఇందు లో చాలవరకు శ్రీయుత కృష్ణారెడ్డి మొ॥ గారు వ ధర్మారెడ్డి మొ॥ గారు సంగారెడ్డి మొ॥ గారు శ్రద్ధతో పాల్గొనినందు కెంతనో వారలకృతజ్ఞతకు పాత్రులము.

ఇట్లు
స. వే. భారత భజనమండలి

క్రొత్త గాశాసనములు కనబడుట

మహబూబునగర జిల్లా కల్వకుర్తి తాలూకాలో చేరిన కురుమద్ద యను గ్రామమునకు దక్షిణదిశకు రెండు ఫర్లాంగులదూరమున తెల్లరాతిపైన పెద్దశాసనము వున్నది. ఆంధ్రజన కేంద్రసంఘమువారిని శాసనప్రతిలేఖ తీయించి అర్థము తెల్ప కోరెదము. యీ గ్రామమునకు మోటరు హైద్రా బాదునుంచి కల్వకుర్తి వరకు సర్వీసు మోటరు వున్నది. ఇట్లే జడ్చర్లనుంచికూడా కల్వకుర్తికి మోటరువున్నది. జడ్చర్ల మంచి విచ్చేవారలు మాడిచాల గ్రామంవద్దదిగిన కురుమద్ద మైలుదూరము వుండును. లేక కల్వకుర్తిలోదిగిన రెండుమైళ్ల దూరము.

ఇట్లు
వంగాబాల్ రెడ్డి
గుమాస్తపట్వారి
పంజగుల్ నివాసం కురుమద్ద

నక్కర్త మేడిపల్లి రైతుల మొఱ

యీగ్రామములు కల్వకుర్తిలో చేరివున్నవి. ఇవి రెండు దక్కడిక్కు కలసి చూపరులకు వక్క గ్రామముగా కనపడును. మేడిపల్లి ఇండ్లసంఖ్య (౨౩౯) నక్కర్త ఇండ్ల సంఖ్య (౧౭౯) అయిమొత్తం (౪౧౮) ఇండ్లువున్నవి. రెండుగ్రామాలు దక్కడిక్కు కలసివుండుటవలన సర్కారువారు అబాదివి చారించి వకతహతానియా పాఠశాల తుర్కు ఆసెపిల్లలకు వక బడి హిందూ ఆసెపిల్లలకుకూడా వేరేపాఠశాల యేర్పరచి ఉన్నారు. పోలీసుస్టాను తపాలాఫీసుకూడా కలదు ఇవిఅన్ని వున్న యిత్తేహాదీ బ్యాంకులేక మాఅట్టి కృషీవరులకు చాలా ఇబ్బంది కలిగినది ముఖ్యముగా యీసంవత్సరం ౬ మాసము లనుంచి మాకు వచ్చినకష్టము వ్రాయనీలులేదు వక ఇంటిలో కూడ పాలుయిచ్చేబర్రలేదు కొంతమందికి అర్కాకట్టుకాన్ము లై వక్కపశువులేకుండా మృత్యువువాతపడినవి. ఇది దయ్యా ముకొరకు దేవరకొరకు యిదివరలో కొన్నిసంవత్సరములక్రింద ట వచ్చిన పెద్దరోగమని నిశ్చయించి ఎన్నోమందులుమాకు లుపెట్టించుకొని అట్లుకూడా ఏమిఫలములేకపోయెను మయి సమ్మకు ఇంటికొకగొర్రె మేక భోజంపెడ్తామని ప్రతిఇంటి వాడు మేకలగొర్లతెప్పించి బొట్లుపెట్టివిడిచికొని ఏమిలా భంలేకపోయెను. దేవతఅని ౨౩ వారాలు గ్రామంవిడిచి అడవులలో వండుకొంటిమి అట్లాగైన దేవత తృప్తిపొందు నో ఏమోఅనికొని ఆశకూడతప్పెను కరణాలేను కొరకు మేడి పల్లిరైతులు చందావేసి మయిసమ్మపేర ఒక దున్నపోతును బండాదుచేసి విడిసితిమి. అదిచూచి నక్కర్తవారుకూడా చందాపోగుచేసి దున్నను కొని యీరోజు బేస్తవారం మయి సమ్మకు బండాదువేసి విడిచినారుకొని నమ్మకముతోచును నిత్యం ౪౨ వకవాడు ౧౦౦ వాగక చస్తునే వున్నవి బీమా రు ముఖ్యంలో బ్రతుకున్న లకులం అవింది పిల్లలను పెద్దలకు పెరుగుపాలు అదృశ్యమయినాయి కొందరికి ఎద్దు పూరా పోయినవి కొందరికి పదుంటికి ౨౩ నిలచివున్నవి ఇవిబ్రతికేది ఏమినమ్మిక? ఇలాటికష్టం మారైతులకు దైవంసంఘటించినా డు మాదు మాకృషిజరేది యెట్లు మాజీవనోపాధి అయ్యేది ఎట్లు అని గాఢబిగళ్లు చింతతప్ప మా సవేరేవృత్తి లేమ గ్రా మంవిడిచి ఎక్కడికైన పాయ్యేటలో చన పూర్వులు ఆర్జించిన భూములు ఇండ్లునువిడిచి పరస్తశం పాయ్యేజయెట్లు?

ఇప్పుడు మేము మాపిల్లలు (అన్నపోరామదంబ్రా) అనుచు ఏకాదశినకవాడు శివరాత్రినకవాడు వ్రతములజర్పు కుచున్నాము పారణదినము సుదినము ఎన్నదైవరాగలదా దేవుడుమాకు ఇవ్వగలడా! మావంటిపేదల సహాయంకై కొం దరు మహనీయులు కేంద్రసంఘము ఏర్పాటుచేసినట్లు తెలిసి నది యిత్తేహాదిబేంకులని ఆబేంకులో తక్కువమిత్తికి అప్పు దొరుకుతుందని తెల్పెను మాఅట్టి జాగీర్ ముఖావాసులకు ఇవ్వగలరాలేదా మీరుదయతో మీపత్రికలో సదరు మా కష్టములు ప్రచురించినయెడల ఎవ్వరైన దయామయులు మా మీద అనుగ్రహించి బేంకులలో ఎట్లా అప్పుఇవ్వగలరో బేంకువట్లాం ఎటుమంటేదిలేక మాకు ఇంక ఏమైన కేంద్ర సంఘమువారు అలోచన చెప్పగలరా ఇట్టిజవాబు ఇదే గోల కొండపత్రికద్వారా ఇవ్వగలరని నమ్మికతో మాస్థితిగతులు మీకు వ్రాయుచున్నాము.

ఇట్లు
నక్కర్త రైతు పాకెల నక్కర్త మేడిపల్లి

మహారాష్ట్రాదీ వార్తలు

(నిజాంవిజయ మండి)

హింగోలి

నాలుగైదు దినములక్రింద ఇచ్చటికి తహస్సీలుకచేరీలోకి గష్తివచ్చినది. హారాంతమేమనగా ఇకముందు ఊరేగింపులు గాని ఉత్సవములుగాని ఉదయము ఆరుగంటలనుండి పన్నెం డుగంటలవరకు పూర్తి కావలయును. దీనికివిరుద్ధముగా సంచ రించినవారివద్ద ముచ్చిలికాల తీసికొనబడును. ఇది పోలీసు వారి ఏర్పాటుల అనుకూలముకొరకు కాబోలును!

గతవారమున ఇచ్చటికి జీవనములేక రొకక యువకుడు మన్మాడునుండి ఒక బైరాగి వెంటవచ్చి యుండెను. అతనిని స్థానిక పోలీసువారు అనుమానముపైన పట్టుకొని బేడిలువేసి నట్టు తెలియుచున్నది. ఇటీవల అతని వాఙ్మూలము తీసికొని జమానతుమీద వదలివేసినట్టు తెలియుచున్నది.

బూరుంపాడు

(స్వకీయ విలేఖరి)

క్రీ. శే. శ్రీ శ్రీ పాల్వంచ సంస్థానపు రాజాగారి యాత్మశాంతికై అన్నప్రదానము

తాలూకా ముఖ్య పట్టణమగు బూర్గంపాడునందు ౧౯-౧-౪౫ తేదీన ఇచ్చటి వర్తక ప్రముఖులు శ్రీయుతులు రేపాక వెంకటరత్నం, మాజేటి రామచంద్రయ్య సద్దుమూరు వెంకయ్య, చెన్నంపల్లియ్యగార్లు క్రీ. శే. శ్రీ రాజా పార్థసార ధి అప్పారావు బహద్దరు ప్రభువుగారి యాత్మశాంతికై సుమా రు ౧౧౧౧ (వెయ్యి) మంది పేదసాదలకు శ్రీ మాజేటి రామ చంద్రయ్యగారి ధర్మశాలయందు రాత్రి ౧౦ గంటల వరకు అన్నప్రదానము గావించిరి.

సిరిసిల్ల

విచిత్రమైన పిడుగు

పదకొండురోజుల బాలింత చనిపోవుట

దగ్గరనున్న శిశువు చెక్కుచెదరకుండుట

మ॥ బావ్సాపురం తాలూకా సిరిసిల్లఅను గ్రామమున యీ అశ్వీజకృష్ణపక్ష చవితి చ ౧౩-౧ ౪-౫ సాలు తారీఖున పగలు ౪ గంటలనుంచి ౫గంటలవరకు మహా విపరీతమైన వర్షము కురియుచు మహాఘోరముగ గర్జనము మెరపువేయు చుండెను. ఇంతలో (౫.౧౦) గంటల సమయములో మహాగ ర్జనతో భయంకరమయిన పిడుగు రా॥ మార్పు రాజిరెడ్డిగారి

భార్యఅయిన రాజవ్వఅను స్త్రీపై పిడుగుపడి ముఖము కాలి పోయెను తరువాత మరణించెను చంటిపిల్లమాత్రము తల్లివద్దనే వుండెను కాని యేమాత్రమైన అపాయముకలుగలేదు జీవించి యున్నది.

నల్లగొండ

రెండు సంవత్సరములనుండి జండా తీయుచున్నారు వ[illegible] జండా తీయుచురు దేవుని శేవా॥ అన్ని వీధుల నుంచి వెళ్లబడును. వెళ్లకుండాగా జండాను ఆపగలరు. లేదా హిందూ మహమ్మదీయులలో కలహములు జరుగును అని దరకాస్తు యిచ్చినారు. పోలీసువారలు వచ్చి అధికారుల ఆజ లేనిది జండా తీయకూడదనిరి. వెంటనే ఆ మి[illegible] సా॥ [illegible]ల్ సా॥ తో కలిసి గడచిన రెండు సంవత్సరముల నుంచి తీయుచున్నాము. యిప్పుడుకూడ తీయుచున్నాము. అని ఆజ సంపాదించి అనేక జనసమ్మోహమున జయజయమని జండాను తీసిరి. కొంతమండి రణకభేటులు ఉత్సవము వెంబడి యుండి రి. వీధులవెంబడి అనేకులు సంసిద్ధులుగాయుండిరి. కాని శాంతముగా ఉత్సవము వెళ్లెను. ఆదిమాంధ్రుల వీధులలో సాదిరిసా॥ ఉపన్యాసము ఆదిమాంధ్రుల వీధులలో కొంతమంది క్రైస్తవులు సాదిరిసా॥ కలిసి మతఉపన్యాసము యిచ్చినారు. క్రైస్తవులలోకలిసి ఆదిమాంధ్రులు ఒరిగి దళర ఉత్సవములో పాలుగొన్నందులకు వస్త్రమువలన [illegible] జరిగినది.

(స్వకీయస్థానిలేఖరి)

జాబులు

నిజాము రాష్ట్ర ఆదిమాంధ్ర సోదరులకు హెచ్చరిక

సోదర సోదరీమణులారా!

దేశములో ప్రస్తుతము జరుగుచున్న ఆందోళనము మీ కెల్లరకు తెలిసినవిషయమే. ప్రపంచము యావత్తు కులద్వేష ములు సంఘద్వేషములు అస్పృశ్యతా నివారణములుగా గల అన్ని అడ్డంకులు నిర్మూలముచేయుచుకొనను హిందూ నాయకు లెల్లరు నడుము గట్టుకొని ఏకదీక్షగా పనిచేయు తరుణములలో ఈరాష్ట్రమునందు ఎవరిని హైసంఘములవారు అస్పృశ్యులుగా జూచుచున్నారో వారిలోవారికి అస్పృశ్యతాదోషము ఉన్నట్లు ఆర్. యస్. నాయుడు బ్యారిష్టరు [illegible] యింటి వద్ద కెల్ కేర్ గారికి ఆల్పాహారవిందు నొసగబడిన సమయ మున హైదరాబాదు సికింద్రాబాదు ఆదిహిందూ నాయకసభా మణులెల్లరు ఆంధ్రజన కేంద్ర సంఘ ప్రముఖులు నిశ్చయము చేసియుండిరి. ఆసమయములో నేను [illegible] ప్రశ్నించగా అస్పృశ్యతాదోషములు వున్నమాట [illegible] యని ఒప్పుకున్నారు. అందుచేతనే నేను యిప్పుడు హెచ్చరిం చితిని ఆదిహిందూ నాయకులందరు [illegible] అస్పృశ్యులు అనుచు అన్ని శాఖలవారి యిండ్లను [illegible] వున్నవిషయము తెలుపబడి సత్యము తెలుసుకొను మార్గము [illegible] నెరవించి మనలో మనసులమంచున్న భేదభావము [illegible] సోదరభావము నెలకొల్పు లందులకు [illegible] చుచున్నాను. మనలోమనకు ఐకమత్యములేనిది ఇతర నాయకులతో మా మాన సహాస్యులను వాకిట్నని కోరుటకు హక్కులేదని మనవి చేయుచున్నాను. కాబట్టి ఓసోదరులారా [illegible] భోగ. నా నివసించిన్నవారిలో ఈ రాష్ట్రీయ మహాసభలు జేయుట కుసేర్పాటులు చేసి ఆసభలో అన్నిశాఖలవారికి యోగ్యతలను ఏర్పాటుచేసి ఏకసంఘమునుచేయుటలో కేంద్ర స్థానము యున్నము వచ్చినచోట పెట్టుకొని దేశసేవకు నడుమునిలిపరని కోరుచు న్నాను. మనలో సోదరభావము ఎన్నడినందుకు సమస్త శాఖలవారు సమపంక్తి భోజనము అకోన్నాన్నియునని చేయగ లందరను కోరుచున్నాను. అందునిమిత్తము మ. రా. రా. శ్రీ [illegible] శేషయ్యగారు ధరించెదరని వాగ్దానము చేసియున్నా రు [illegible] యిచటనే వున్న సికింద్రాబాదు [illegible] నాయకులు [illegible] మన స్పష్టముగా [illegible] కోరుచున్నాను.

ఇట్లు
నరాలశెట్టి దేవేంద్రుడు
[illegible]
ఆంధ్రదేశ ఆదిమాంధ్రసంఘ
అధ్యక్షులు విభాగ
[illegible] హైదరాబాదు.

బహిరంగలేఖ

ఆదిహిందూకుల పంచాయతి భవన విక్రయమా?

ఆదిహిందూ సాంఘిక సేవాసమితి సుమారు ఇరువది సంవత్సరములనుండి హైదరాబాదునందలి స్థానిక ప్రముఖు లు సాహుకారులు గొప్ప ఉద్యోగస్థులు తదితరులు వీరిచే మాసికచందాల వలన పోషింపబడుచున్నట్లుగా నేను చూచు చున్నాను. మొదటి వార్షికనివేదిక లెక్కలను శ్రీయుతమాడ పాటి హనుమంతరావు పంతులుగారున్ను మరియు వడ్లకొండ నరసింహారావుగారున్ను పరిశీలించినట్లుగా ముద్రించినారు. రెండవనివేదిక ఇంగ్లీషులో ముద్రితమయి అందులోని లెక్క లు శ్రీ కీర్తిశేషులైన గణేషుమల్ సిగ్‌వి. బీ, నరసింగ్ భానుగారు చూచినట్లుగా తెలుపబడినది, సుమారు ఆరు సంవత్సరముల నుండి నివేదిక తెలుపనందులకు కారణమేమో తెలియదు. మొదటినుండి ఈసంఘములో శ్రీయుత ధర్మవీర వామనరావు చంద్రనాయకు సురవరము ప్రతాపరెడ్డిగార్లు తదితరులు సంఘసేవ చేయుచున్న శివశ్రేష్ఠి భాగ్యరెడ్డి వర్మగారి కుటుంబ పోషణను గురించి మాసిక ధన సహాయము చేసినట్లుగా కరప త్రములవలన చూచియున్నాను. భాగ్యరెడ్డి దువ్వల చెన్నకృష్ణయ్యసహా కార్యదర్శిగార్లు సంఘ అభివృద్ధికై శ్రీయుత సేటులాలజీ మెహజీగారివద్ద రెండువేల ధనము అప్పుగా తీసి రెసిడెన్సీ బాజారుమాటు వంతెనవద్ద భూమిని సంపాదించి భవ వ నిర్మాణమునకు ఉపయోగించుటకై రెసిడెన్సీ లోకల్ ఫండు శాఖలో రిజిస్టరు గావించుకొనియుండిరి. దైవకృపవలన జగద్గురు శంకరాచార్యులు భాగ్యనగరము దయచేసిన సమయ మున, సంఘనాయకులు పోయి శ్రీవారిని వేడుకొనగా, భవ నమునకు శంకుస్థాపనకు అంగీకరించిరిగాని కొన్ని కారణముల వలన రాజాలవారైన శ్రీగోస్వామి రాజా ధర్మరాజగిర్జీ నరసింగగిర్జీ గారు ఆశీర్వాదము నందుకున్న శంఖు స్థాపిత ము గావించినదేగాక భూరివిరాళము అయిదువేల రూపాయి లు దానముగానిచ్చిరి. వెంటనే శ్రీయుత ధర్మవీర వామనరావు చంద్రనాయకుగారు పంచములనుబడు అన్ని తెగలవారికి ఉపసనము ఏర్పాటు గావించవలెనని ఆని హితవాక్యములతో వేయిరూపాయిలు దానమునిచ్చిరి. తరువాత భవన నిర్మాణము నకు శ్రీ రాజ ప్రతాపగిర్జీగారు సుమారు మూడువేలు భూరివి రాళి మొసగిరి. శ్రీయుత జీర్ణోద్ధారక కాశీనాథ నాగేశ్వరరా వుగారు అయిదువందల రూపాయిలు దానమొసగిరి. కీర్తి శేషులైన రాయబాలముకుందు [illegible] గణేషుమల్ సింగ్ వి. తదితరులును, దానమొసంగిరి. భవన నిర్మాణము కొంతవరకు ముగించినతర్వాత అందులో పాఠశాలను స్థాపించవలెనని రెండవ నివేదికవలన సుమారు పదివేల రూపాయల భవనము కొంతవరకు ముగించినటు తెలిసికొని సంతోషించి ఆ యింత లో భాగ్యరెడ్డివర్మగారు కీర్తిశేషులైన సేటు గణేషుమల్ సింగుగారిని వేడుకొనగా సంఘ సహాయమునకై రెండు వేయిల రూపాయల విలువగల ముద్రశాల యిచ్చిరి. ముద్రశాల పనిపాటులవలన పైసంఘములో దినదినము హైన్యత హెచ్చై శ్రీయుత వడ్లకొండ నరసింహారావు పంతులు గారిని వేడుకొ నగా [illegible] సమయమున, సంఘములో నాలుగు రూపాయిలు నిల్వ గానుండి మూడు పాఠశాలలు [illegible] మాసికి చందా [illegible] రూపాయిలు విద్యాశాఖవలన [illegible] రూపాయిలు [illegible] [illegible] రూపాయిలు మాసికవ్యయముతో [illegible] [illegible] [illegible] రూపాయిలు సుమారుగ [illegible] నిల్వ [illegible] [illegible] మాసిక ఆదాయము [illegible] [illegible] రూపాయిలు [illegible] ఉండగా [illegible] సభ్యులవలన [illegible] సంతోషించి. మి. యేమికారణమువలననో పంతులుగారు పని చాలించుకొ నెనుదలు శ్రీయుత రాయ శ్రీకిషన్ గారు మరియు భాగ్యరెడ్డి సహాకార్యదర్శిగా పనిజూచుచుండిరి. యిటీవల సుమారు మూడు సంవత్సరములలో సంఘములో నిల్వ రూపాయిలువ్యయము మొనర్చినదేగాక సుమారు పదఆరువేల రూపాయలుఅప్పుగా తెచ్చినట్లు, తెలిసినది. భాగ్యరెడ్డిగారు సందేశమును కరప త్రములో మా స్వజాతివారి సహాయము వలనభవనము కట్ట బడెననియు, మరియు పంచాయితిశాఖమాత్రులైనవారు, క్రిస్ దాతక యీసేటు సహాకారక బనయావు వ దర్శకుల) ఉర్దూలో కరపత్రములు ముద్రించి శ్రీయుత, సురవరము ప్రతాప రెడ్డి అధ్యక్షతతో మహాసభ జరుగు సమయమున పంచియుం డిరి. నెలలోజులక్రిందట వనరరంగసభలో ఎంతయో శ్రమ పడి స్థాపించబడిన పాఠశాలలు విద్యాశాఖ (సహాకార) వారి స్వాధీనముచేసి అప్పుతీర్చుటకు సాంఘిక సేవాసమితి భవనము గూడ యాభైవేల రూపాయలకు విక్రయించినట్లుగా ఏర్పాటు గావించినారని విని దుఃఖించితిని. శ్రీ గోస్వామి ధర్మరాజగిర్జీ గారు మరియు శ్రీయుత ధర్మవీర వామన రావు చంద్రనాయకుగారు నిజాము రాష్ట్ర ఆంధ్రజన పురాతనులైన శ్రీయుత. మాడపాటి హనుమంతరావు సురవరము ప్రతాప రెడ్డిగార్లు ఉండియు యిట్లుజరుగగలదా! యిట్టి సమయమున కేంద్రసంఘ కార్యదర్శి పునరుద్ధరించుట పనికాదా! ఆదిహిం దువులు అంధులుకారా? కావున కొన్ని ముఖ్య విషయములను తెలుసుకొనుటకై. ఆంధ్రజన కేంద్ర సంఘ కార్యదర్శులను ఆదిహిందూ సాంఘిక సేవాసమితి సభ్యులను మరియు అభిమా నులను ముఖ్యముగా గోలకొండ పత్రిక అధిపతిగారిని యిది నిజమెంతవరకో కనుగొని బైలుపెట్టగలరని వేడుచు ఈ క్రింది సూచనలు తెల్పుచున్నాను.

(౧) యిదివరకు నిల్వరూపాయలు ఖర్చు గావించి అప్పుగా ఖర్చు చేయబడిన రూపాయలు సభ్యుల అనుమతితో ఖర్చు చేయబడినవా? అనుమతి బొందినయెడల సభ్యులు దానికి బాధ్యులు, లేనియెడల కార్యదర్శులే!

(౨) ఈపదహారువేల రూపాయలు యెవరివద్ద తేబడె నవి. వడ్డీకా! వడ్డీయెంత? వడ్డీలేకయా? అప్పు యేకట్టుబొటు పైన? ఆట్టిరూపాయలు యేపనిలో యుపయోగించ బడెను! లెక్కలను సభ్యులు అప్పుడప్పుడు పరిశీలించిరా? పరిశీలించ నియెడల సంఘసభ్యులు బాధ్యులా?

(౩) సంఘము యొక్క శాఖమంత్రులను పేరు పెట్టు కొని కరపత్రములను ముద్రించిన పత్రములను సభ్యులుచూచి యుండిరా? సభ్యులుచూచిన వాటివిషయమున సభ్యులు ఏమి చర్య తీసుకొనిరి? ముందుతీసుకొనెదరా? దానివివరము బైలు పెట్టగలరా?

(౪) సంఘ భవనముభూమి రిజిస్టర్ అయిదుసంవత్సర ములక్రిందట సహా కార్యదర్శిగా పనిచేయుసమయమున, కార్యదర్శి మరియు సహాకార్యదర్శులపేర చేయనైనది. యిది వరకు నాను ఈసంఘము కార్యదర్శులా లేక వీరిని మార్చినా రా? మార్చినయెడల రిజిస్టర్ పేరులో మార్చినారా? ముందు కైన సంఘసభ్యులు తెల్సుకొనగలరా? దానివివరము తెల్ప గలరా? ముందుకు మంచిచెడ్డలకు వీరుయిద్దరే బాధ్యులా!

(౫) గోలకొండపత్రిక ద్వారా యిదివరకు అడిగిన ప్రశ్నలకు సంఘసభ్యులు యేమిచర్య తీసుకొనిరి. దానివివరము తెల్పగలరా?

(౬) ట్రస్టీలను ఏర్పాటుచేసి సంఘముయొక్క ఆస్తిని కాపాడు ప్రయత్నము చేయుటకు చాల ముఖ్యమైనదని సూ చించుచున్నాను. కావున వినయపూర్వకముగా నిజాం రాష్ట్ర ఆంధ్ర కేంద్రజన సంఘకార్యదర్శులగు శ్రీయుత సురవరం ప్రతాపరెడ్డి మరియు శ్రీయుత మాడపాటి హనుమంతరావు పంతులుగార్లను వేడుకొనేది ,, రాజోద్ధారణాదివిరంగసభలో పై విషయములు ప్రవేశపెట్టి దానివివరము ప్రకటించెదరు గాక!!

ఇట్లు
ఒక పంచముడు

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు,	౨౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతకెగ్గు మొత్తపుప్రిమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కష్టమర్లయొక్క అనుకూలమునకై కొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుము.

రెసిడెన్సీరోడు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు దక్కన్)

దిస్టార్ ఆఫ్ ఇండియా

ఐ అండు జి అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

ప్రస్తుతపు అవసరములను గుఱించి ప్రావీణ్యముగల అక్చువెరి మ. రా. రా. శ్రీ. కె. బి. మాగవ. ఎం. ఎ. వ. ఐ. ఎ. గా రొసంగిన అభిప్రాయము.

"బాహుళ్యమగు కర్షక సముదాయములకును మధ్య తరగతి జనులకును ఇన్షూరెన్సుఆఫీసుల సహాయము గలుగనటువంటి ఇతరప్రజలకు మితవ్యయము ఇన్ష్యూరెన్సును గురించియు మరణము మొదలగు ఆపాంతర నివారణపద్ధతులను గురించియు బోధపఱచవలసిన తరుణము ఆసన్నమైయున్నది. కావున, డాక్టరు పరిషలేక శాస్త్రీయమగు స్వల్పవ్యయ పద్ధతులతో విరివియగు ఇండస్ట్రియల్ ఇన్షూరెన్సుస్కీములను ఆచరణలోనికి తేవలసిన అవసరమున్నది"

స్టార్ పాలసియే యీ అవుసరములను పూర్తిజేయుచున్నది

ప్రస్తుతము అశాస్త్రీయముగా పనిచేయు చౌకధారు ఇన్షూరెన్సు కంపెనీలు అసంఖ్యాకములుగా బయలుదేరి ప్రజలను మోసముచేయుచున్నవి. గణితశాస్త్రవేత్తల (అక్చువెరి) యొక్క సహాయానుమతులు లేని యీకంపెనీల బారినుండి తప్పించుకొనుటగూడ, ప్రజలకు అవుసరమైయున్నది.

గవర్నమెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఎజన్సీ షరతులు మిగుల లాభదాయకములు

వివరములకు. **ఛీఫ్ సెక్రెటరి హనుమకొండ** వారి ఆఫీసుకు వ్రాయుము

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

కల్దారు సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	3½%
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	4%
హాలీ లేక కల్దారు కర్రెంటుఎక్కౌంట్లు (జనవరినుండి జూన్ వఱకు)	3½%
కల్దారు కర్రెంటు ఎక్కౌంట్లు (జూలై నుండి డిసెంబరువఱకు)	2%

ఎక్కౌంట్లు ఒక్కరి పేరనే హాలీలోను కల్దారులోను తెరువ వచ్చును.

ఫిక్సడ్ డిపాజిట్లు తీసుకొన బడును

రేట్ల వివరములు. బ్యాంకునందు తెలుసుకొన వచ్చును.

బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

టి యస్. శాస్త్రి ఎం. ఏ. సర్ట్. ఎ. ఐ. బి. సెక్రటరి } ఎస్. ఎమ్. విజయం ఏజంటు

అన్ని రకములయంత్రసామగ్రులు

బెల్టులు, చమురులు, మోకులు, యినుపసామాను, గొట్టముల బందులు, మొదలగునవియు మరియు

పాత యంత్రములు

నూనె యంత్రము, జిన్నింగు యంత్రము, ముద్రణాయంత్రము, మంచుగడ్డచేయు యంత్రము, యింజినులు, బాయిలర్లు, మొదలగునవి.

మాధరల జాబీతాను అడుగుడు:—

The Industrial Engineering co, pydhowni, Tram Junction Bombay No.3

ఛగన్ లాల్ నారాయణ్ జీ అత్తరు వ్యాపారము

మఛ్లీ కమాన్ హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ విదేశీ అత్తరులు తైలము అగరుబత్తీలు కుంకుమపూవు చాయెపబ్బులు జర్దా మొదలగునవి అమ్మబడును

నరకేసరి జ్యోతిష్యము

పరీక్షార్థము ఉచితము

మీరు ఫలము తెలుసుకొనుటకు ఉత్తరము వ్రాయునపుడు వయస్సును తెలిపిన భూతభవిష్యద్వర్తమాన ఫలమును ఉచితముగా కొన్ని ఫలములు సూచించెదము తపాలు మొదలగుఖర్చులకుగాను ... తొమ్మిదణాలచీట్లు పంపవలెను. మేము సూచించినఫలము తృప్తికరపడినయెడల భవిష్యత్తునుగురించి మూడుప్రశ్నలకు ... రెండుసంవత్సరములఫలము వ్రాయుటకు ... పూర్తిగా ఆయుః ఫలమునకు ... స్వయముగావచ్చి విచారించువారు ఒకరూపాయ మాత్రము చెల్లించవలెను.

చిరునామా.— ... ఆచార్య 510-A రెసిడెన్సి బజారు (రెసిడెన్సి హెడ్ పోలీసుస్టేషను వద్ద) హైదరాబాదు (దక్కన్)

రాజమార్గము

• ఆరోగ్యభాగ్యఐశ్వర్యములకు •

ఆతంకనిగ్రహ మాత్రలు

దేహము, ఇనుమువలె దృఢముజేసి రక్తమును వర్ధింపజేయును. అజీర్ణమునుహరించును. స్నాయువు దౌర్బల్యమును మేహవ్యాధిని తరింపజేయును.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర విశేషములకుగాను మాచే ఉచితముగనే సంపబడును.

కామశాస్త్రము

కొఱకు నేడే జాబువ్రాయుము.

చిరునామా:—

ఆతంకనిగ్రహఫార్మసి,

26 బ్రాడ్వే మద్రాసు.

శ్రీకృష్ణాభవను హొటలు

ఆబిడ్ బిల్డింగు హైదరాబాదు

ఇచ్చట మంచిభోజనము సకాలమునకు లభించును. ఇష్టమైన ఫలహారములు దొరకును. ప్రయాణీకులకు సౌకర్యములుగలవు. స్టేషనరీ సామానులు మొదలైనవి ఈహొటల లభించును. కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

SreeKrishna Bhavan Hotel,

REG No N 45

RegNo.M.2185

STAMP